తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శనివారం

14 డిసెంబర్ 2024

సంపుటి : 02

సంచిక : 176

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## నిధుల విడుదలలో
# కేంద్రం చొరవ చూపాలి

- పెండింగ్ లో ఉన్న రూ. 1800 కోట్లు తక్షణమే ఇవ్వండి
- ఏపీ నుండి వచ్చే రూ.408 కోట్లను ఇప్పించండి
- రూ. 2,547.07 కోట్ల రికవరీ ఆదేశాలు ఏకపక్షంగా ఉన్నాయి
- నిర్మలా సీతారామన్ ను కోరిన సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని వినతి
- కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి వరుస భేటీలు
- కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో భేటీ
- పెండింగ్ రైల్వే ప్రాజెక్ట్ లపై సీఎం చర్చ

న్యూఢిల్లీ,తరంగాలు



తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని కేంద్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులను కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధుల -మిగతా 3 లో



## పబ్‌లు, బార్లలో మైనర్లకు
# అనుమతి లేదు

- ఈవెంట్స్‌లో సీసీ కెమెరాలు తప్పనిసరి
- వేడుకల్లో అశ్లీల నృత్యాలపై నిషేధం
- రాత్రి 10 తర్వాత లౌడ్ స్పీకర్లు బ్యాన్
- న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల ఆంక్షలు

హైదరాబాద్‌తరంగాలు

హైదరాబాద్‌లో న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల ఆంక్షలు విధించారు. న్యూ ఇయర్ ఈవెంట్ నిర్వాహకులకు పోలీసులు కీలక హెచ్చరికలు జారీ చేశారు. ఈవెంట్స్‌లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. వేడుకల్లో అశ్లీల నృత్యాలపై నిషేధం విధించారు. ఔట్‌డోర్‌లో రాత్రి 10 తర్వాత లౌడ్ స్పీకర్లు బ్యాన్ చేశారు. పబ్‌లు, బార్లలో మైనర్లకు అనుమతి లేదని హైదరాబాద్ పోలీసులు -మిగతా 3 లో



# రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదు

- ఎందరో మహానుభావుల అనుభవసారం
- నెహ్రూ పేరునే ఎన్నటికీ చెరిపేయలేరు
- లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చలో ప్రియాంక

న్యూఢిల్లీ,

భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరుగుతోంది. జమిలిపైనా ప్రభుత్వం ముందడుగు వేయడంతో వాడీవేడీగా చర్చ సాగింది. ఎందరో మహానుభావుల -మిగతా 3 లో

## అల్లు అర్జున్‌కు
# హైకోర్టులో ఊరట

- మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన కోర్టు
- పుష్ప అరెస్ట్.. 14 రోజుల రిమాండ్
- గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు
- చంచల్‌గూడ జైలుకు తరలింపు
- హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్
- సోమవారం విచారిస్తామన్న హైకోర్టు
- పుష్ప అరెస్ట్‌పై పిటిషనర్ ఆందోళన
- కేసు ఉపసంహరించుకుంటానని వీడియో విడుదల



హైదరాబాద్,తరంగాలు

సినీ నటుడు అల్లు అర్జున్ వ్యవహారంలో రోజంతా హైడ్రామా నడిచింది. ఆయనను అరెస్ట్ చేయడం, చంచల్‌గూడ జైలుకు తరలించడం, వెంటనే హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం -మిగతా 3 లో



# రైతులంటే కాంగ్రెస్‌కు గౌరవం లేదు

- చేసే పనులన్నీ చేసి అధికారులను బలపశువు చేస్తున్నారు
- రేంవంత్‌రెడ్డి నిజస్వరూపం ప్రజలకు తెలిసిపోయింది -మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్,తరంగాలు

రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి గౌరవం లేదని, అందుకే దాడులు, అక్రమ అరెస్టు పనులన్నీ రహస్యంగా చేయించి, ఇప్పుడు కెమెరాల ముందు దొరికిపోగానే అధికారులను బలిపశులను -మిగతా 3 లో

# తెలుగు రాష్ట్రాల్లో చంపేస్తోన్న చలి పులి

- తగ్గిన ఉష్ణోగ్రతలు.. వణుకుతున్న జనం

హైదరాబాద్,తరంగాలు

తెలుగు రాష్ట్రాలనూ మంచు ముంచేస్తోంది. చలితీవ్రత రోజురోజుకు పెరుగుతుంది. అటు దట్టమైన మంచుతో వాహనాలు, విమానాల రాకపోకలు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో భారీగా పొగ మంచు కురుస్తోంది. పొగమంచుతో విమానాల రాకపోకలపై ప్రభావం పడుతోంది. బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ వెళ్లే విమానాలు ఆలస్యం అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో పొగమంచు ప్రభావం రోజురోజుకీ ఎక్కువవుతోంది. ఇక మంచు ఎక్కువగా



ఉండటంతో విమానాల రాకపోకలకు సైతం ఆటంకం -మిగతా 3 లో



# అత్యంత శక్తిమంతమైన మహిళగా నిర్మలమ్మ

- భారత్ నుంచి ముగ్గురు మహిళలకు చోటు
- ఫోర్బ్స్ 2024 జాబితా విడుదల

న్యూఢిల్లీ,తరంగాలు

ఫోర్బ్స్ 2024 సంవత్సరానికిగాను విడుదల చేసిన ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన మహిళల జాబితాలో భారత్ నుంచి ముగ్గురు మహిళలకు చోటు దక్కింది. వారిలో కేంద్ర ఆర్థిక -మిగతా 3 లో

# భూమిని ఢీకొట్టబోతున్న ఆస్టరాయిడ్?

- అంతరిక్షంలో తిరుగుతున్న ఆస్టరాయిడ్ అపోఫిస్
- ఇస్రో చైర్మన్ సోమనాథ్ వెల్లడి



న్యూఢిల్లీ,తరంగాలు

అంతరిక్షంలో తిరుగుతున్న ఒక భారీ ఆస్టరాయిడ్ భూమిని ఢీకొట్టే అవకాశం ఉందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ 'ఇస్రో' శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఆ ఆస్టరాయిడ్ ఢీకొంటే దారుణమైన ప్రమాదం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆ ఆస్టరాయిడ్ పై ఇస్రో పరిశోధన చేస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు వివరాలను ఇస్రో చైర్మన్ ఎస్. సోమనాథ్ తాజాగా వెల్లడించారు. అంతరిక్షంలో తిరుగుతున్న ఆస్టరాయిడ్ అపోఫిస్ భవిష్యత్తులో భూమికి అత్యంత సమీపంగా వచ్చే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. సుమారు 450 మీటర్ల పొడవు, -మిగతా 3 లో

# బంగ్లాదేశ్‌లో పరిస్థితులు దారుణం



**-మైనార్టీ హిందువుల రక్షణ బాధ్యత యూనస్ ప్రభుత్వానిదే**

**-లోక్‌సభకు వెల్లడించిన విదేశాంగ మంత్రి జైశంకర్**

**న్యూఢిల్లీ,తరంగాలు**

బంగ్లాదేశ్‌లో మైనారిటీలు, హిందువులపై జరుగుతున్న దాడుల వ్యవహారంపై భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ లోక్‌సభలో ప్రసంగించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాజ్యాంగంపై చర్చ జరగాలన్నది కాంగ్రెస్ సభ్యుల ప్రధాన డిమాండ్. ఈమేరకు అధికార ఎన్‌డీఏ, విపక్షాల మధ్య ఒప్పందం కుదరడంతో నేడు లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చలు జరగనున్నాయి. కాగా రాజ్యసభలో ప్రతిపక్షాలు పెద్దఎత్తున చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో ఛైర్మన్ ఎగువ సభను సోమవారానికి వాయిదా వేశారు. అయితే బంగ్లాదేశ్‌లోని పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని జైశంకర్ పేర్కొన్నారు. వీటిని నివారించడానికి ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం మైనారిటీలు, హిందువుల భద్రతకు తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. ఈవిషయంపై ఇటీవల భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బంగ్లాదేశ్‌కు వెళ్లి అక్కడి నేతలతో చర్చలు జరిపారన్నారు. మరోవైపు పాకిస్థాన్, భారత్‌కు మధ్య సత్సంబంధాలు నెలకొనాలంటే ఆ దేశంలో ఉగ్రవాదం పూర్తిగా నశించిపోవాలని.. అప్పుడే భారత్ పాక్‌తో చర్చలకు ముందడుగు వేస్తుందని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్‌హసీనా దేశం విడిచివెళ్లిన తర్వాత బంగ్లాలో హిందూ మైనార్టీలపై దాడులు తీవ్ర పరిస్థితులకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టుతో పరిస్థితి మరింత దిగజారింది. ఆయనకు న్యాయసాయం అందించడంపై కూడా ఆందోళనలు నెలకొన్నాయి. ఈనేపథ్యంలో బంగ్లాదేశ్ ఇద్దరు దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించింది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వారిద్దరూ ఢాకా నుంచి పని చేయాలని సూచించినట్లు సమాచారం. దీంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగిన్లటైంది. కాగా షేక్ హసీనా రాజీనామా అనంతరం ఆగస్టు 5 నుంచి అక్టోబరు 22 మధ్యకాలంలో మైనారిటీలపై 88 మతపరమైన హింసాత్మక ఘటనలు జరిగినట్లు ఇటీవల బంగ్లాదేశ్ ప్రభుత్వం ఓ నివేదికలో వెల్లడించింది. బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న ఉద్రిక్తతలపై వైట్‌హౌస్ స్పందిస్తూ.. బంగ్లాలోని పరిస్థితులను అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నిశితంగా పరిశీలిస్తున్నారని పేర్కొంది. అక్కడి హిందువులు, మైనారిటీలకు భద్రత కల్పించాలని ఇప్పటికే ఆ దేశ నాయకులకు స్పష్టం చేశామని వైట్‌హౌస్ ప్రతినిధి జాన్ కిర్బీ వెల్లడించారు. పరిస్థితులు మెరుగుపరిచేందుకు తాత్కాలిక ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.

## ఎర్రకోటను అప్పగించాలని మొఘల్ వారసుల పిటిషన్


**పిటిషన్‌ను కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు**



**న్యూఢిల్లీ, తరంగాలు**

ఎర్రకోటను తమకు అప్పగించాలని కోరుతూ మొఘల్ వారసులు వేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. ఎర్రకోటను తమ పూర్వీకులు నిర్మించారని, దానిని ప్రభుత్వం తమకు ఇచ్చేయాలంటూ మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్-2 మునిమనుమడి భార్య సుల్తానా బేగం ఢిల్లీ హైకోర్టులో 2021లో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు దానిని కొట్టివేసింది. గతంలో బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ తమ పూర్వీకుల నుంచి అక్రమంగా తీసుకున్న ఎర్రకోటను తమకు అప్పగించాలని అందులో పేర్కొన్నారు. మొదటి స్వాతంత్ర్య యుద్ధం అనంతరం మొఘలుల ఆస్తులు, ఎర్రకోట వంటి కట్టడాలను బ్రిటిష్ వారు ఆక్రమించుకున్నారని, దీంతో దేశం విడిచి వెళ్లిపోయిన నాటి మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్-2 1862లో మృతి చెందినట్లు పిటిషన్‌లో తెలిపారు.వారు నిర్మించిన ఎర్రకోటను ప్రభుత్వం ఆక్రమించుకుందని పేర్కొన్నారు. తమ ఆస్తిని తిరిగి ఇప్పించాలని కోరారు. ఆస్తిని తమకు అప్పగించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేకుంటే అందుకు పరిహారం ఇప్పించాలని కోరారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం... ఆమె అప్పీల్‌ను తోసిపుచ్చింది.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. ఇద్దరు మావోయిస్టులు మృతి



**బీజాపూర్,తరంగాలు**

ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య మరోసారి ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. శుక్రవారం ఉదయం బీజాపూర్ జిల్లాలోని బాసగూడ పరిధి నేంద్ర, పన్నూరు అడవుల్లో పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులకు తారసపడిన మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. దీంతో భద్రాతా బలగాల కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారని బీజాపూర్ ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. కాల్పుల అనంతరం ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలు లభించాయన్నారు. ఘటనా స్థలంలో రెండు బోర్ గన్లు, నక్సల్ యూనిఫామ్, ఆయుధాలు, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నదని తెలిపారు. గురువారం దంకారుణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఉన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్-దంతేవాడ జిల్లాల సరిహద్దుల్లోని దక్షిణ అబూజ్‌మడ్ ప్రాంతంలో గురువారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. దండకారణ్యంలో మావోయిస్టులు సమావేశమవుతున్నట్టు పోలీస్ ఉన్నతాధికారులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో నారాయణ్‌పూర్ జిల్లా రిజర్వ్ గార్డ్స్(డీఆర్‌జీ) బలగాలతో పాటు దంతేవాడ, బస్తర్, కొండగావ్ జిల్లాల సీఆర్పీఎఫ్ దళాలు సంయుక్తంగా కూంబింగ్ చేపట్టాయి. గురువారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో వీరికి మావోయిస్టులు తారసపడటంతో ఎదురుకాల్పులు జరిగాయి. కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టుల మృతి చెందారు. కాగా, ఈ ఏడాది ఇప్పటివరకు బస్తర్ డివిజన్‌లో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్లలో 217 మంది మావోయిస్టులు మృతిచెందారు.

## తమిళనాడులో అగ్ని ప్రమాదం

**-ఏడుగురు మృతి**

**చెన్నై, తరంగాలు**



తమిళనాడులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. దిండిగల్ జిల్లా గాంధీనగర్ ప్రాంతంలో ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రిలో గురువారం అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకొని మంటలు ఆర్పివేశారు. ఆసుపత్రిలో చిక్కుకుపోయిన రోగులను రక్షించి ఇతర ఆసుపత్రులకు తరలించారు. పొగ కారణంగా స్పృహ కోల్పోయిన కొందరు సిబ్బందిని సైతం రక్షించి చికిత్స నిమిత్తం వేరే ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో ఓ బాలుడు కూడా ఉన్నట్లు తెలిసింది. మెడికల్ ఫెసిలిటీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# నిధుల విడుదలలో కేంద్రం చొరవ చూపాలి

(మొదటి తరువాయి)

విషయంలో కేంద్రం చొరవ చూపాలని సీఎం ప్రత్యేకంగా కేంద్రాన్ని కోరారు. రాజస్థాన్ పర్యటన పూర్తి చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు. ప్రధానంగా తెలంగాణ నిధులు, రైల్వే ప్రాజెక్ట పూర్తి, పలు అంశాలపై సీఎం రేవంత్ సుధీర్ఘ చర్చలు జరిపారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో భేటీ కాగా, పెండింగ్ లో ఉన్న రైల్వే ప్రాజెక్ట్ లపై సీఎం చర్చించారు. అందులో కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, వికారాబాద్ %-% కృష్ణ స్టేషన్ల మధ్య పూర్తిగా రైల్వే శాఖ వ్యయంతో నూతన రైలుమార్గం నిర్మించాలని కోరారు.అనంతరం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తో భేటీ కాగా కీలక అంశాలపై చర్చ సాగింది. వెనక బడిన జిల్లాలకు పునర్విభజన చట్ట ప్రకారం ఇవ్వాల్సిన నిధులను వెంటనే తెలంగాణకు విడుదల చేసేలా చూడాలని కేంద్ర మంత్రికి సీఎం సూచించారు. నాలుగేళ్ల నుండి పెండింగ్ లో ఉన్న రూ. 1800 కోట్లు తక్షణం విడుదల చేయాలన్నారు. ఉమ్మడి సంస్థల నిర్వహణ వ్యయం రూ.408 కోట్లను ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పించాలని కేంద్రాన్ని కోరారు.విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య రుణాల పంపిణీ విషయంలో తెలంగాణ నుండి ఏకపక్షంగా రూ. 2,547.07 కోట్ల రికవరీకి కేంద్రం ఏకపక్ష ఆదేశాల పై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు సీఎం. అలాగే ఈ విషయంలో మరోసారి సమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలని వినతి పత్రాన్ని కూడా సీఎం అందజేశారు. అయితే కేంద్రాన్ని సీఎం కోరగా, సానుకూల స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా తెలంగాణ పట్ల వివక్షత చూపకుండా, రాష్ట్రానికి రావాల్సిన నిధులు త్వరితగతిన అందేలా చూడాలని సీఎం కోరారు. సీఎం వెంట తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కూడా భేటీలలో పాల్గొని తమ వాణి వినిపించారు.

# రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదు

(మొదటి తరువాయి)

అనుభవ సారం మన రాజ్యాంగం అని అన్నారు. ఇందులో విపక్షాల తరఫున కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా చర్చను ప్రారంభించారు. ఎంపీగా ఇటీవలే పార్లమెంట్‌లో అడుగుపెట్టిన ఆమె.. లోక్‌సభలో ప్రసంగం చేయడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార భాజపా, ఆరెస్సెస్‌పై విమర్శలు చేశారు. రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదని ఆర్ఎస్ఎస్‌ను ఉద్దేశించి దుయ్యబట్టారు. భాజపా ఎల్లప్పుడూ గతం గురించే మాట్లాడుతుంది. కానీ, దేశ ప్రగతి కోసం ఇప్పుడేం చేస్తున్నారో వారు మాట్లాడాలన్నారు. దేశంలో జరిగే అన్నిటికీ నెహ్రూనే కారణమా? నెహ్రూ పేరును, ఆయన ప్రసంగాలను మీరు పుస్తకాల నుంచి తొలగించగలరేమో.. కానీ, స్వతంత్య్ర పోరాటంలో, జాతి నిర్మాణంలో ఆయన పాత్రను చెరిపేయలేరు‘ అని ప్రియాంక కౌంటర్ ఇచ్చారు.. ఈ సందర్భంగా 2017లో జరిగిన ఉన్నావ్ అత్యాచార ఘటనను ఆమె ప్రస్తావించారు. ఇలాంటి ఘటనల్లో బాధితులకు పోరాడే హక్కును రాజ్యాంగమే కల్పించిందన్నారు. ఈ సందర్భంగా అదానీ వ్యవహారంపై కాంగ్రెస్ ఎంపీ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ‘ఒక్కరిని కాపాడటం కోసం 142 కోట్ల మంది భారతీయుల ప్రయోజనాలను విస్మరిస్తున్నారు. సంపద, రోడ్లు, పోర్టులు, గనులు అన్నీ ఆయనకే ఇస్తున్నారు‘ అని మండిపడ్డారు. ప్రజల తరఫున పోరాడే ప్రతిపక్షాల గళాన్ని అణచివేసేందుకు తప్పుడు కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేసి విపక్ష నేతలపై వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఇతర దేశాలతో పోలిస్తే మన స్వాతంత్య్ర పోరాటం ప్రత్యేకమైనది. సత్యం, అహింస అనే పునాదులపైనే మనం పోరాడాం. మన స్వాతంత్య్ర ఉద్యమం ప్రజాస్వామ్య గళం. దాన్నుంచి ఉద్భవించినదే రాజ్యాంగం. ఇది కేవలం డాక్యుమెంట్ కాదు.. అంబేడ్కర్, మౌలానా ఆజాద్, రాజగోపాలచారి, నెహ్రూ వంటి ఎంతోమంది నేతలు ఎన్నో ఏళ్ల పాటు తమ జీవితాలను అంకితం చేసి దీన్ని రూపొందించారు. ప్రజా హక్కులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తే శక్తిని రాజ్యాంగం మనకు కల్పించింది. ఇది దేశ ప్రజలను కాపాడే ’సురక్షా కవచం’లా ఉంది. అయితే దీన్ని బద్దలుకొట్టేందుకు అధికార ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసింది. గత పదేళ్లలో ఈ రక్షణ కవచాన్ని బలహీనపర్చింది. లేట్రల్ ఎంట్రీ, ప్రైవేటీకరణ వంటి చర్యలతో రిజర్వేషన్లను బలహీనపర్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీ వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చాలని ఎన్డీయే భావించింది. అది జరగకపోవడంతో ఆ ప్రతిపాదనలపై వెనక్కి తగ్గింది. ఇది సంవిధాన్.. సంఘ్ రూల్ బుక్ కాదు‘ అని కాంగ్రెస్ ఎంపీ దుయ్యబట్టారు. కులగణన జరగాలని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారని తెలిపారు.

# అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట

(మొదటి తరువాయి)

వంటివన్నీ చకచకా సాగిపోయాయి. అరెస్ట్ చేసి జైలుకు తరలించిన అనంతరం తెలంగాణ హైకోర్టులో అల్లు అర్జున్‌కు ఊరట లభించింది. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో ఆయన అరెస్టయిన క్రమంలో అల్లు అర్జున్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం నాలుగు వారాల పాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అల్లు అర్జున్ ఏ11గా పేర్కొన్న పోలీసులు.. మధ్యాహ్నం 1.30కి అరెస్టు చేసినట్లు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. క్వాష్ పిటిషన్‌పై విచారణ అత్యవసరం కాదని.. సోమవారం వినాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టును కోరారు. అల్లు అర్జున్ అరెస్టయినందున బెయిల్ కోసం అవసరమైతే మరో పిటిషన్ వేసుకోవాలన్నారు. క్వాష్ పిటిషన్‌లోనే మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు.‘అల్లు అర్జున్ తన ప్రతి సినిమా విడుదల రోజున థియేటర్‌కు వెళ్తారు. థియేటర్ యాజమాన్యం, నిర్మాత పోలీసులకు సమాచారం ఇచ్చారు. అల్లు అర్జున్ రాత్రి 9.40కి సంధ్య థియేటర్‌కు వెళ్లి మొదటి అంతస్తులో కూర్చున్నారు. తొక్కిసలాటలో మరణించిన మహిళ కింద అంతస్తులో ఉన్నారు‘ అని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. మధ్యాహ్నం అడగ్గానే లంచ్ మోషన్‌కు అనుమతివ్వడం తప్పుడు సంకేతం ఇస్తుందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలిపారు. క్వాష్ పిటిషన్‌లో మధ్యంతర బెయిల్ ఇవ్వొచ్చా? లేదా? అనే అంశంపై వాదించాలని ఈ సందర్భంగా హైకోర్టు పీపీకి సూచించింది. థియేటర్‌కు వెళ్లొద్దని అల్లు అర్జున్‌కు పోలీసులు ముందుగానే సమాచారం ఇచ్చారని పీపీ కోర్టుకు తెలిపారు. భారీగా జనం ఉంటారని తెలిసినప్పటికీ అల్లు అర్జున్ వెళ్లారని వివరించారు. మధ్యంతర బెయిల్ ఇవ్వాలని క్వాష్ పిటిషన్‌లో ఎక్కడా కోరలేదని పీపీ వాదనలు వినిపించారు. క్వాష్ పిటిషన్‌పై అత్యవసర విచారణ అవసరం లేదని, సోమవారం విచారించాలని కోరారు. పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ తగిన భద్రత ఇవ్వలేదని అల్లు అర్జున్ న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. పోలీసులు కూడా భద్రత కన్నా అల్లు అర్జున్‌ను చూసేందుకే ఎక్కువ ఉత్సాహం చూపారని తెలిపారు. అల్లు అర్జున్ భద్రత సిబ్బంది తోయడంతోనే తొక్కిసలాట జరిగినట్లు బాధితుడు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు దారుడి భార్య మరణించింది. కుమారుడు వెంటిలేటర్‌పై ఉన్నాడని పీపీ కోర్టుకు వివరించారు. అందుకే అల్లు అర్జున్‌కు ఎలాంటి ఊరట ఇవ్వొద్దని పీపీ తన వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ‘ఎఫ్ఐఆర్‌ను పూర్తిగా కొట్టివేయాలని పిటిషన్ వేశాం. పిటిషన్‌పై విచారణ కొనసాగుతుండగానే అరెస్టు చేశారు. అందువల్ల ఈ పిటిషన్ ద్వారానే మధ్యంతర బెయిల్ ఇవ్వొచ్చని గతంలో సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నందున మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరారు. అర్ణబ్ గోస్వామి, మహారాష్ట్ర ప్రభుత్వం కేసులో బాంబే కోర్టు ఇచ్చిన తీర్పును ఉదహరించడంతో వాటి ఆధారంగా హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జైలు సూపరింటెండెంట్ కు రూ.50వేల వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. కేసు దర్యాప్తును, సాక్షులను ప్రభావితం చేయవద్దని అల్లు అర్జున్‌ను ఆదేశించిన హైకోర్టు తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. రెగ్యులర్ బెయిల్ కోసం నాంపల్లి కోర్టును సంప్రదించాలని సూచించింది. అంతకుముందు తొక్కిసలాట ఘటనలో అరెస్టయిన అల్లు అర్జున్‌కి బిగ్‌షాక్ తగలింది. ఆయన్ను 14 రోజుల రిమాండ్‌కు తరలించాలని నాంపల్లి కోర్టు న్యాయమూర్తి ఆదేశాలు జారీచేశారు. దీంతో అతడిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. బన్నీ రావటం వల్లే తొక్కిసలాట ఘటన జరిగిందనీ, అందుకే ఆయన్ను అరెస్టుచేశామని పోలీసులు కోర్టుకు నివేదించారు. పోలీసుల వాదనతో ఏకీభవించిన న్యాయమూర్తి అర్జునుకి రిమాండ్ విధించారు. అనంతరం చంచల్‌గూడ జైలుకు తరలించారు. చిక్కడపల్లి పోలీసులు శుక్రవారం నాడు ఆయన ఇంటి వద్ద అరెస్ట్ చేశారు. పుష్ప-2 విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. అరెస్టు చేయడానికి తన ఇంటికి వచ్చిన పోలీసులకు అల్లు అర్జున్ సహకరించి స్టేషన్‌కు వచ్చారు. ఇప్పటికే సంధ్య థియేటర్ యజమానితోపాటు అక్కడ సెక్యూరిటీ వారిని కూడా పోలీసులు అరెస్ట్‌చేశారు. వైద్య పరీక్షల కోసం అల్లు అర్జున్ ను ఉస్మానియా ఆసుపత్రికి తీసుకుకెళ్లారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అరెస్టయిన అల్లు అర్జున్‌కు వైద్య పరీక్షలు ముగిశాయి. అనంతరం ఆయన్ను పోలీసులు నాంపల్లి క్రిమినల్ కోర్టులో హాజరు పరిచేందుకు తరలించారు.

# అత్యంత శక్తిమంతమైన మహిళగా నిర్మలమ్మ

(మొదటి తరువాయి)

మంత్రి నిర్మలా సీతారామన్ అగ్రస్థానం సంపాదించుకున్నారు. వాస్తవానికి ఫోర్బ్స్ జాబితాలో నిర్మలా సీతారామన్ ఉండడం వరుసగా ఇది ఆరోసారి కావడం గమనార్హం. ఫోర్బ్స్ - ప్రపంచవ్యాప్తంగా అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాలో నిర్మలా సీతారామన్ 28వ స్థానంలో నిలిచారు. గతేడాది ఆమె 32వ స్థానంలో ఉండగా, ఇప్పుడు మరో నాలుగు స్థానాలు ఎగబాకడం విశేషం. ఇక, భారత్ నుంచి హెచ్‌సీఎల్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ రోష్నీ నాడార్ మల్హోత్రా ఈ జాబితాలో 81వ స్థానం దక్కించుకున్నారు. గతేడాది ఈమె 60వ స్థానంలో ఉన్నారు. బయోకాన్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజూందర్ షా తాజా జాబితాలో 82వ స్థానంలో నిలిచారు. గతేడాది కూడా ఆమె ఫోర్బ్స్ శక్తిమంతమైన మహిళగా చోటు దక్కించుకున్నారు. ఫోర్బ్స్ జాబితాలో యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ దెర్ లెయెన్ మరోసారి అగ్రస్థానం దక్కించుకున్నారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ అధిపతి క్రిస్టినా లగార్డ్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని రెండు, మూడు స్థానాలను సొంతం చేసుకున్నారు. బిల్‌గేట్స్ మాజీ భార్య మిలిందా ఫ్రెంచ్ గేట్స్ (8వ స్థానం), అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ మాజీ సతీమణి మెకంజీ స్కాట్ (9వ స్థానం), ప్రముఖ పాప్ గాయని టేలర్ స్విఫ్ట్ (23 వ స్థానం) లాంటివారు ఈ జాబితాలో ఉన్నారు. ఇండియాలో తొలి, పూర్తిస్థాయి ఆర్థికమంత్రి అయిన నిర్మలా సీతారామన్, రాజకీయాల్లోకి రాకముందు బ్రిటన్ అగ్రికల్చర్ ఇంజినీర్స్ అసోసియేషన్, బీబీసీ వరల్డ్ సర్వీస్‌లలో కీలక పదవులు నిర్వర్తించారు. హెచ్‌సీఎల్ వ్యవస్థాపకుడు శివ్‌నాడార్ కుమార్తె రోష్నీ నాడార్ మల్హోత్రా. జులై 2020లో హెచ్‌సీఎల్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వ్యూహాత్మక నిర్ణయాలతో కంపెనీని అగ్ర పథంలో నడిపిస్తున్నారని ఫోర్బ్స్ తెలిపింది. 1978లో కిరణ్ మజూందర్ షా బయోకాన్‌ను నెలకొల్పారు. ఆ తర్వాత కాలంలో ఆమె భారత్‌లో అత్యంత సంపన్న మహిళల్లో ఒకరుగా ఎదిగారు. బయోకాన్‌కు మలేషియాలోని జొహెర్‌లో ఆసియాలోనే అతిపెద్ద ఇన్సులిన్ పరిశ్రమ ఉంది.

# పబ్‌లు, బార్లలో మైనర్లకు అనుమతి లేదు

(మొదటి తరువాయి)

స్పష్టం చేశారు. పార్టీల్లో డ్రగ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని.. హైదరాబాద్ పోలీసులు వార్నింగ్ ఇచ్చారు. తాగి వాహనం నడిపితే 10 వేలు జరిమానా, 6 నెలలు జైలు శిక్ష తప్పదని స్పష్టం చేశారు. మైనర్లు వాహనం నడిపితే యజమానిపైనా కేసు నమోదు చేస్తామన్న పోలీసులు.. ర్యాష్ డ్రైవింగ్‌పై వెహికల్ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే.. చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# రైతులంటే కాంగ్రెస్‌కు గౌరవం లేదు

(మొదటి తరువాయి)

చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. నీ నిజ స్వరూపం రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ తెలిసిపోయిందని తెలిపారు. భూమి ఇయ్యను అన్నందుకు గిరిజన రైతులను జైలు లో పెట్టడం ఓకేనట.. జైలులో వారిని చిత్రహింసలు పెట్టడం ఓకేనట.. వారి కుటుంబసభ్యులను అర్ధరాత్రి ఇండ్ల మీద దాడిచేసి భయపెట్టడం, బెదిరించడం ఓకేనట.. నెల రోజులుగా వారికీ చెయ్యని నేరానికి బెయిల్ కూడా రాకుండా అడ్డుపడటం ఓకేనట.. గుండె జబ్బుతో ఉన్న పేషెంటుకు బేడీలు వేయించటం కూడా ఓకేనట అని కేటీఆర్ విమర్శించారు. చేసే దరిద్రపు పనులన్నీ రహస్యంగా చేయించి, ఇప్పుడు కెమెరాల ముందు దొరికిపోగానే అధికారులను బలిపశులను చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. నీ నిజ స్వరూపం రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ తెలిసిపోయిందని తెలిపారు. ఇకనైనా క్షమాపణలు చెప్పి కేసులు రద్దు చేయాలని, రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లగచర్ల ఘటనలో రిమాండ్ అయిన హీర్యానాయక్‌కు కంది జైలులోనే బుధవారం మధ్యాహ్నం స్వల్పంగా గండెనొప్పి వచ్చింది. దీంతో జైలు వైద్యులు పరీక్షలు చేశారు. అక్కడే ఈసీజీ తీసి చికిత్స కోసం బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ వైద్యశాలకు తరలించారు. సంగారెడ్డి దవాఖానలో ఈసీజీ ఇతర పరీక్షలు చేసిన వైద్యులు మందులు రాసి పంపించారు. బుధవారం రాత్రి మరోమారు హీర్యానాయక్‌కు గండెనొప్పి రావటంతో తిరిగి సంగారెడ్డి దవాఖానకే తీసుకురాగా వైద్యులు చికిత్స చేసి పంపించారు. గురువారం ఉదయం హీర్యానాయక్ గండెనొప్పితో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. జైలు సిబ్బంది అతడిని అంబులెన్స్‌లో కాకుండా జైలు వాహనంలోనే చేతికి బేడీలు వేసి సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తీసుకొచ్చారు. సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్‌కుమార్ నేతృత్వంలో వైద్యులు అశోక్, మజీద్‌ఖాన్ ఈసీజీ, 2డీ ఈకో పరీక్షలు చేయగా ఆసమయంలోనూ రైతుకు బేడీలు తీయలేదు. పరీక్షలు ముగిసిన తర్వాత మెరుగైన చికిత్స కోసం పంజాగుట్టలోని నిమ్స్‌కు తరలించాలని సూపరింటెండెంట్, వైద్యులు నిర్ణయం తీసుకున్నారు. హీర్యానాయక్ చాలారోజులుగా ఛాతి నొప్పితో బాధపడుతున్నట్టు వైద్యులు తెలిపారు. 2డీ ఈకో పరీక్ష చేయగా గుండె బలహీనంగా ఉన్నట్టు గుర్తించామని చెప్పారు. సంగారెడ్డిలో కాథల్యాబ్ లేనందున నిమ్స్‌కు రిఫర్ చేయాలని నిర్ణయించినట్టు వివరించారు. అండర్ ట్రయల్‌లో ఉన్న ఖైదీలకు సంకెళ్లు వేయవద్దని గతంలో కోర్టులు చెప్పినా అవేమీ పట్టించుకోండా కంది సెంట్రల్ జైలు పోలీసులు హీర్యానాయక్‌కు సంకెళ్లు వేసి దవాఖానకు తరలించటం తీవ్ర విమర్శలకు దారితీసింది. జైలు అధికారుల తీరును గిరిజన, రైతు సంఘాలు తీవ్రంగా ఖండించాయి.

# తెలుగు రాష్ట్రాల్లో చంపేస్తోన్న చలి పులి

(మొదటి తరువాయి)

కలుగుతోంది. ఆదిలాబాద్, అల్లూరి జిల్లాల్లో కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రెండు రాష్ట్రాల్లోనూ కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువగా నమోదయ్యాయి. అటు ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగులలో అత్యల్పంగా 10 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రోజుల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.ఉత్తర, ఈశాన్య భారతం మీదుగా వీస్తున్న గాలుల ప్రభావంతో రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతోంది. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాసులను చలి వణికిస్తోంది. రోజురోజుకూ పడిపోతున్న ఉష్ణోగ్రతల కారణంగా జిల్లా వ్యాప్తంగా మంచు కమ్మేసింది. ఆదిలాబాద్‌లో కనిష్ఠంగా 7.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. చలికి తోడు గాలులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మరోవైపు హైదరాబాద్‌లో చలిపంజా విసురుతోంది. దీంతో నగర వాసులు బయటకు వచ్చేందుకు వణుకుతున్నారు.. ఉదయం 9 దాటినా చలి తీవ్రత కొనసాగుతోంది.

# భూమిని ఢీకొట్టబోతున్న ఆస్టరాయిడ్?

(మొదటి తరువాయి)



170 మీటర్ల వెడల్పు ఉన్న ఈ ఆస్టరాయిడ్... 2029 ఏప్రిల్ 13న భూమికి అత్యంత దగ్గరగా అంటే.. కేవలం 32 వేల కిలోమీటర్ల సమీపం నుంచి దూసుకువెళుతుందని తేల్చారు. అంటే భూమి చుట్టూ స్థిర కక్ష్యలో తిరిగే కమ్యూనికేషన్ శాటిలైట్ల కంటే కూడా ఇది దగ్గరగా వస్తుండడం గమనార్హం. అపోఫిస్ మన యుద్ధనౌక ఐఎన్ఎస్ విక్రమాదిత్య కంటే పెద్దదని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. అపోఫిస్ భూమిని ఢీకొట్టే పరిస్థితి, దాని గమనం, ఇతర అంశాలపై ఇస్రోలోని ‘నేత్ర (నెట్ వర్క్ ఫర్ స్పేస్ ఆబ్జెక్ట్ ట్రాకింగ్ అండ్ అనాలసిస్)’ విభాగం ఆధ్వర్యంలో పరిశోధన చేస్తున్నట్టు తెలిపారు. ఈ క్రమంలో నాసాకు చెందిన ఒసిరిస్ ఆర్ఈఎక్స్, యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన రామ్సెస్ విభాగాలతో ఆస్టరాయిడ్లపై పరిశోధనలో కలిసి ముందుకువెళుతున్నట్టు వివరించారు.

## సంపాదకీయం

# తెగలూ పగలూ తెగని మణిపూర్ సమస్య!

ఏదో ఒక తత్వంలేని రాజకీయమే లేదు. అది సంకుచితమైతే చాలా ఇబ్బంది. ఇక అది మతం, తెగ చుట్టూ తిరిగేదైతే మరింత ఇబ్బంది. ఆ ఇబ్బంది తెచ్చే అనర్థం ఇంతనీ చెప్పలేం. మణిపూర్ హింసాకాండను ఈ కోణం నుంచి చూస్తేనే అర్థం చేసుకోగలం. మతం, ప్రాంతం, తెగ పునాదిగా రాజకీయాలను నడపటం నిప్పుతో చెలగాటమనటానికి దశాబ్దాలుగా రగులుతున్న అక్కడి వైషమ్యాలే నిదర్శనం. మతం, ప్రాంతం, తెగ, భాషలనేవి ప్రజల అస్తిత్వాలే. కాదనలేం. ఇవి కొనసాగాలని కోరుకోటాన్ని తప్పుపట్టలేం! అస్తిత్వాల రక్షణ పోరాటాల్లో సందర్భాన్ని బట్టి ఏదో ఒక పక్షం వైపున న్యాయమూ ఉండొచ్చు. దాన్నీ కాదనలేం. ఆ సహేతుకతనూ విస్మరించలేం. కానీ విశాల ఆధునిక దృక్పథాన్ని విస్మరించి అస్తిత్వాలనే పట్టుకుని వేలాడితే రాజకీయాలూ సంకుచితమవుతాయి. అస్తిత్వ అనుకూల వాదనల్లో ద్వేషంపాళ్లు పెరగటమూ అందుకే జరుగుతోంది. ప్రజాస్వామిక ప్రవర్తన పడిపోవటమూ కనిపిస్తోంది. మణిపూర్‌లో మూడు ప్రధాన జన సమూహాలైన మెయిటీలు, కుకీలు, నాగాలు సంకుచిత అస్తిత్వ రాజకీయాలపై ఆధారపడి సంఘర్షించినప్పుడల్లా హింస పెట్రేగింది. ఏదో ఒక సమూహానికి అపరిమిత అధికారం తోడైతే పరిస్థితి మరింత విషమిస్తుంది. మెయిటీలు మణిపూర్‌లో అధిక సంఖ్యాకులు. జనాభాలో 53 శాతం వారే. వారు అనుసరించేది వైష్ణవ హిందూమతం. సారవంతమైన మైదాన భూములపై వారిదే ఆధిపత్యం. వ్యాపారాలు, పరిశ్రమలు, సేవలు, ఉద్యోగాలు, భవన నిర్మాణం, ప్రసారసాధనాలు... ఇవీ అవీ అని కాదు... ఆధునిక ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అన్ని రంగాల్లోనూ మెయిటీలదే పైచేయి. రాజకీయాల్లో వారికి తిరుగులేదు. రాజకీయ పదవుల్లో కుకీలు, నాగాలు వారి దరిదాపులకు రాలేరు. దేశంలో ఏదో ఒక రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఒకే కులం వారు ఉండి.. ఆర్థికరంగంపై ఆధిపత్యాన్ని నెలకొల్పుకుని, మతపరంగా సంఘటిత శక్తిగా వ్యవహరిస్తూ, నిరంతరం సాంస్కృతికంగా తమని తాము ఉన్నతులుగా భావించుకుంటూ, రాజకీయ బలం చేజారకుండా పావులు కదుపుతుంటే ఎటువంటి పరిస్థితి తలెత్తుతుంది! దాన్ని మనం కలలో కూడా ఊహించలేం! కులవ్యవస్థను ఎంతగా తిట్టుకున్నా ఏ రాష్ట్రంలోనూ, ఏ ప్రాంతంలోనూ ఒక కులానికి 50 శాతం సంఖ్యా బలాన్ని అది కల్పించలేదు. 20శాతం ఓట్లున్న కులాలు ఒకటి రెండుంటేనే గొప్ప! ఒకవేళ ఉన్నా వాటి బలం ఒకచోట గాక అక్కడక్కడా చెల్లాచెదురై ఉంటుంది. ఏ కులానికి సంఖ్యాపరమైన ఆధిపత్యాన్ని ఇవ్వని ఈ వ్యవస్థే మన ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మగా కొందరు పాశ్చాత్య మేధావులు భావించారు. ఏ రకంగా చూసినా ఒక కులానికి 20 శాతం ఆధిపత్యం ఎక్కడా ఉన్నట్లు కనిపించదు. కానీ కుకీలు, నాగాలు మాత్రం మణిపూర్‌లో 50 శాతం పైగా ఆధిపత్యాన్ని చూస్తున్నామని భావిస్తున్నారు. అంతటి ఆధిపత్యం ఉన్న వాళ్లు వినయం ప్రదర్శిస్తూ వివేక దృష్టితో అభివృద్ధి ఫలాలు సమాజంలో ఇతర వర్గాలకు కొంతైనా చేరే ఏర్పాట్లను చేస్తే పరిస్థితి వేరేలా ఉంటుంది. మణిపూర్‌లో అది జరుగుతోందని చెప్పలేం. బలమైన వర్గాలు ఆధిపత్య ప్రదర్శనలు చేసినా చేయకపోయినా... మితిమీరిన అసమానతలు వైషమ్య భావనలను పెంచుతాయి. చట్టబద్ధ పద్ధతుల్లోనే పైకి వచ్చామన్న భావన పైవర్గాలకు ఉండొచ్చు. పోటీ ప్రపంచంలో ప్రతిభతో నెగ్గామనే సిద్ధాంత ఊతమూ ఉండొచ్చు. అసమానతలు ఎంత పురాతనమైనవో వాటిని ప్రశ్నించే చరిత్రా అంతే పురాతనమైంది. తెగల అస్తిత్వంతో మమేకమయ్యే భావన బలంగా ఉన్నచోట తేలికగా సంఘటితమయ్యే అనుకూలతా ఉంటుంది. అట్లా ఉన్నచోట సంపదలో సముచిత వాటాలను ఆయుధబలంతో పొందాలన్న ప్రయత్నాలూ ఎక్కువగా ఉంటాయి. మణిపూర్‌లో నిరంతరం కాకపోయినా చాలా సందర్భాల్లో జరుగుతున్న చరిత్ర అదే! మణిపూర్ మారణహోమాలను తరచి చూస్తే కనిపించేది ఈ దృశ్యమే. మెయిటీలు అక్కడి జనాభాలో 53 శాతం ఉన్నా వారు ప్రధానంగా ఉండేది ఇంఫాల్ (6 జిల్లాలు) లోయలోనే. దీని విస్తీర్ణం 10 శాతం మాత్రమే. మిగతా 90 శాతం (10 జిల్లాలు) కొండ ప్రాంతాలే. కుకీలు(16శాతం), నాగాల (20 శాతం) నివాసం అక్కడే. ముస్లింలు 8.4 ఉంటారు. కుకీలు, నాగాలు ప్రధాన తెగలైనా వీటిల్లో చేరే అన్ని తెగలను లెక్కిస్తే మొత్తం 33కు పైనే ఉంటాయి. ఇక పోరాట మార్గం పట్టిన మిలిటెంట్ గ్రూపులు 30కు పైగా ఉన్నాయి. అంటే సగటున ఒక లక్షకు ఒక మిలిటెంట్ గ్రూప్ ఉన్నట్లు! మొత్తం జనాభానే 32 లక్షలకు కాస్త అటుఇటుగా ఉంటుంది. ప్రతి మిలిటెంటు గ్రూపూ ఏదో ఒక ప్రధాన తెగ, ఉపతెగ అస్తిత్వాల రక్షణకు పోరాడేవిగా ప్రకటించుకున్నాయి. మెయిటీ, కుకీ, నాగాలుగా వర్గీకరించి ప్రజలను పిలవటం ఇప్పుడు సాధారణమైనా ఒకప్పుడు పలు తెగలను విడివిడిగానే పిలిచేవారు. బ్రిటిషు పాలకులు తమ పాలనా సౌలభ్యం కోసం సన్నిహితంగా ఉన్న తెగలను కలిపేసి పెద్ద సమూహాలుగా వర్గీకరించారు. నాగాలు, కుకీల జాబితాలో చాలా తెగలను అలాగే కలిపేశారు. వైష్ణవాన్ని అనుసరించే తెగలను మెయిటీలుగా వర్గీకరించారు. ఏకీకరణ బాగా జరిగి మెయిటీల్లో ఐక్యత బాలా బలపడింది. కులాలను కృత్రిమంగా వర్గీకరించి వందల ఏళ్ల నుంచి అవి స్థిరంగా ఉన్నట్లుగా ఎలా నమ్మేటట్లు చేయగలిగారో ఈశాన్య భారత తెగల విషయంలోనూ అలాగే చేశారు. జనాభా లెక్కలతో కులాలకు కొత్త బలాన్ని బ్రిటిషు పాలకులు కలగచేశారన్న వాదనా ఉంది. ఎన్నికల రాజకీయాలు కులాల అస్తిత్వాలను ఇంకా గట్టిపరచాయి. మిలిటెంట్ గ్రూపుల్లో కుకీ, నాగాలతో పాటు మెయిటీలు కూడా ఉన్నారు. ఒక దశలో కుకీల్లో 22 మిలిటెంట్ గ్రూపులు ఉంటే మెయిటీల్లో 10, నాగాల్లో 2 ఉండేవి. ఈ మిలిటెంట్ గ్రూప్‌ల్లో ఇప్పటికీ కొన్ని కొనసాగుతున్నాయి. కమ్యూనిస్టు భావజాలంతో ప్రేరణ పొందినవి కూడా వీటిల్లో ఉన్నాయి. లెనిన్ ప్రతిపాదించిన జాతుల స్వయంనిర్ణయాధికార సిద్ధాంతం అందుకు కారణం మణిపూర్ తెగల సంఘర్షణకు చాలా చరిత్ర ఉంది. దాని వెనుక భూముల కోసం ఆరాటాలూ ఉన్నాయి. ప్రాంతాలపై ఆధిపత్యాల కోసం పెనుగులాటలూ ఉన్నాయి. ఉద్యోగాల్లో విద్యా సీట్లల్లో వాటాలు కాపాడుకోవాలన్న వ్యూహాలూ ఉన్నాయి. కిందటి ఏడాది మే నెల నుంచి మెయిటీలు%-%కుకీల మధ్య మొదలైన హింసకు రిజర్వేషన్ల వ్యవహారంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశమే ప్రధాన కారణమైంది. మెయిటీలు తమను ఎస్టీల్లో చేర్చాలని 40 ఏళ్ల నుంచి డిమాండు చేస్తున్నారు. ఆ మేరకు కేంద్రానికి సిఫార్సుచేస్తూ నివేదికను పంపాలని రాష్ట్రాన్ని ఆదేశించాలని మెయిటీలు పిటీషను వేశారు. హైకోర్టు ఆ మేరకు ఆదేశాలు ఇవ్వటంతో కుకీలు, నాగాలు భగ్గుమన్నారు.

# శభాష్ గుకేశ్....కల నిజమైంది!



చెన్నైకి చెందిన ప్దదెనిమిదేళ్ల గుకేశ్ దొమ్మరాజు ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ సాధించిన అతి పిన్న వయస్కుడిగా అవతరించాడు. దొమ్మరాజు ఇప్పుడు ప్రపంచ చెస్ కింగ్. సింగపూర్ లో జరిగిన టోర్నీలో హోరాహోరీగా సాగిన 14వ రౌండ్ లో డిఫెండింగ్ ఛాంపియన్ డింగ్ లిరెన్‌ను

ఓడించాడు. గుకేశ్ మొత్తంగా 7.5 పాయింట్లతో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచాడు. ఇప్పుడు దేశం మొత్తం ఈ కుర్రాడి గురించే మాట్లాడుకుంటోంది. గుకేశ్‌కి ఇది తొలి ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్. గెలిస్తే ఏం చేస్తారని సింగపూర్‌లో విలేకరులు అడిగిన ప్రశ్నకు.. 'నాకు తెలియదు, ముందుగా సంతోషిస్తాను' అని బదులిచ్చారు గుకేశ్ . మరోవైపు, ఢిల్లీ నుంచి గల్లీ వరకు గుకేశ్‌పై అభినందనల వర్షం కురుస్తోంది. ఆయన సాధించిన విజయం చారిత్రకం, అసాధారణం అన్నారు ప్రధాని మోడీ. అతను దేశం గర్వపడేలా చేశాడని.. ఈ విజయం చెస్‌లో శక్తిమంతమైన దేశంగా భారత ముద్రను చాటిందని అభినందించారు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము. అతిపిన్న వయసులో ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ సొంతం చేసుకోవడం ద్వారా దొమ్మరాజు గుకేశ్ చరిత్ర సృష్టించారు. ఆయన తెలుగువాడు కావడం గర్వకారణం. 18 ఏళ్ల వయసులో ఈ ఘనత సాధించిన తొలివ్యక్తిగా గుకేశ్ నిలిచారు. అతడి ఘనతను యావత్తు దేశం ఆస్వాదిస్తోంది. భవిష్యత్తులో ఇలాంటి విజయాలు మరిన్ని అందుకోవాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షిచారు. ఇంకా ఈ జాబితాలో అనేక మంది ప్రముఖులు ఉన్నారు. ఏపీ

గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ , ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్, మాజీ సీఎం జగన్

గుకేశ్ కు అభినందనలు తెలిపారు. గుకేశ్ తండ్రి పేరు రజనీకాంత్, ఈఎన్‌టీ సర్జన్‌గా పనిచేసేవారు. కుమారుడికి చెస్‌పై ఉన్న ఆసక్తిని గమనించిన రజనీకాంత్ 2017లో వైద్య వృత్తిని విడిచిపెట్టారు. గుకేశ్ తల్లి డాక్టర్ పద్మకుమారి మద్రాసు మెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్. గుకేశ్ కుటుంబంలో మార్గనిర్దేశర చేయడానికి లేదా ఇన్‌స్పైర్ చేయడానికి చెస్ ప్లేయర్స్ ఎవరూ లేరు, అయినా కూడా ఆటపై అతనికున్న అభిరుచి ఇంత దూరం తీసుకువచ్చింది. మొదటగా ఇంట్లో వారితో చెస్ ఆడటం ప్రారంభించారు గుకేశ్ . అక్కడే బేసిక్స్ నేర్చుకున్నారు. పాఠశాల విద్యార్థిగా ఉన్నప్పుడే గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను గెలుచుకున్నారు. పని ముగించుకొని తండ్రి స్కూలుకు వచ్చేంత వరకు ఖాళీగా ఉండకూడదని పాఠశాల తర్వాత చెస్ ప్రాక్టీస్ సెషన్ కోసం పేరు నమోదు చేసుకున్నారు గుకేశ్ . అతని ప్రతిభను గుర్తించిన కోచ్ అతనికి ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అతనికి తల్లిదండ్రులు, పాఠశాల నుంచి మద్దతు లభించింది. స్థానిక టోర్నమెంట్లలో పాల్గొనడం ప్రారంభించారు. బహుమతులు గెలుచుకున్నారు.. 2015లో గోవాలో జరిగిన నేషనల్ స్కూల్స్ చాంపియన్‌షిప్‌ను గెలుపొందిన గుకేశ్, ఆ తర్వాత రెండేళ్లపాటు టైటిల్‌ను నిలబెట్టుకున్నారు. 2019 జనవరిలో అతను గ్రాండ్‌మాస్టర్ గౌరవం పొందాడు. భారత్‌లో ఈ ఘనత సాధించిన అతి

పిన్న వయస్కుడు గుకేశ్ . చెస్ ర్యాంకింగ్స్‌లో ఇండియా నుంచి రెండో స్థానంలో ప్రపంచవ్యాప్తంగా ఐదో స్థానంలో ఉన్న గుకేశ్, ఎలో ర్యాంకింగ్స్‌లో 2,750 పాయింట్లను అధిగమించిన అతి పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. గుకేశ్ 2016లో కామన్వెల్త్ చెస్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణం సాధించాడు. స్పెయిన్‌లో 2018 అండర్-12 ప్రపంచ చాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నాడు. 2021లో గుకేశ్ యూరోపియన్ చెస్ క్లబ్ కప్‌లో స్వర్ణం సాధించాడు, అక్కడ అతను మాగ్నస్ కార్ల్‌సెన్‌తో పోటీ పడ్డాడు. ఫ్రాన్స్‌లో కేన్స్ ఓపెన్ 2020, నార్వేజియన్ మాస్టర్స్ 2021, స్పెయిన్‌లో మెనోర్కా ఓపెన్ 2022, ఎలైట్ నార్వే గేమ్స్ 2023తో సహా 10 ఓపెన్ టైటిళ్లను గెలుచుకున్నాడు గుకేశ్ .

# ప్రార్థనా స్థలాల చట్టంపై పదే పదే చర్చ ఎందుకు?

భారతదేశం లౌకిక దేశం. పౌరులు స్వేచ్ఛగా తమ మతాలను ఆచరించవచ్చు. మత స్వేచ్ఛకు భంగం కలగకుండా చూడటం ప్రభుత్వాల విధి. అలాగే మతం ప్రాతిపదికన ప్రభుత్వాలు ఎటువంటి నిర్ణయాలు తీసుకోకూడదు. ఇక, మత స్వేచ్ఛకు సంబంధించిన ఎన్నో చట్టాలు ఉన్నాయి. వాటిలో ప్రముఖమైనది ప్రార్థనా స్థలాల చట్టం. 1947లో దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు అస్థిత్వంలో ఉన్న మతపరమైన కట్టడాలు. వాటి గుర్తింపు, స్వభావాన్ని, నిర్మాణాన్ని రక్షించేందుకు ఉద్దేశించిన చట్టం ఇది. మతపరమైన కట్టడాలు అంటే అవి దేవాలయాలు, మసీదులు, చర్చిలు, గురుద్వారా లు...ఏవైనా కావచ్చు, 1947లో దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు వాటి స్వరూపం ఎలా ఉందో అలాగే కొనసాగించాలని ఈ చట్టం చెబుతోంది. అయోధ్యలో బాబ్రీ మసీదు స్థానంలో రామ మంది రం నిర్మించాలని బీజేపీ నాయకత్వంలో చేపట్టిన ఉద్యమం బలం పుంజుకోవడంతో కేంద్రంలోని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 1991లో 'ది ప్లేస్ ఆఫ్ వర్షిప్ (స్పెషల్ ప్రొవిజన్స్)' చట్టం తీసుకొచ్చింది. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ దీనిని గట్టిగా వ్యతిరేకించింది. 1991లో అమల్లోకి వచ్చిన ఈ చట్టాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో అనేక కేసులు దాఖలయ్యాయి. సర్వోన్నత న్యాయస్థానం ఇప్పుడు వాటిని విచారిస్తోంది. కాగా, మతపరమైన ప్రార్థనా స్థలాలను సర్వే చేయాలని కోరుతూ కొత్తగా దాఖలయ్యే పిటిషన్లను స్వీకరించరాదని, ప్రస్తుతం విచారణలో ఉన్న పిటిషన్లపై తాత్కాలిక



లేదా తుది ఉత్తర్వులు జారీ చేయరాదని దేశంలోని అన్ని కోర్టులను సుప్రీంకోర్టు తాజాగా ఆదేశిం చింది. ప్రార్థనా స్థలాల ప్రత్యేక నిబంధనల చట్టం, 1991 చెల్లుబాటుపై విచారణ జరిపి, తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు కోర్టులు సంయమనం పాటించాలని తెలిపింది. సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. దీంతో జ్ఞానవాపి, మథుర, సంభల్ సహా 10 మసీదులు, దర్గాలపై హిందూ పిటిషనర్లు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ నిలిచిపోయింది. వీటి మతపరమైన అసలు స్వభావాన్ని తెలుసుకునేందుకు సర్వే చేయాలని ఈ పిటిషనర్లు కోరుతున్నారు. సీజేఐ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం 6 పిటిషన్లపై విచారణ సందర్భంగా ఈ ఆదేశాలను ఇచ్చింది. ప్రార్థనా స్థలాల ప్రత్యేక నిబంధనల చట్టం, 1991 నిబంధన లను సవాల్ చేస్తూ న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్ కూడా వీటిలో ఉంది. ఈ పిటిషన్లపై నాలుగు వారాల్లోగా స్పందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

ప్రార్థనా స్థలాల చట్టం1991 మీద దాఖలైన పిటిషన్ విషయంలో సుప్రీంకోర్టు చెప్పబోయే తీర్పు మీద దేశంలో ప్రస్తుతం వివాదంలో చిక్కుకున్న డజన్ల కొద్దీ ప్రార్థనాలయాల భవిష్యత్ ఆధారపడి ఉంది. ఇందులో ఎక్కువ భాగం కట్టడాలు ముస్లింలకు చెందినవి. వీటి మీద హిందూ సంస్థలు పిటిషన్లు దాఖలు చేశాయి. కోర్టు కేసుల్లో చిక్కుకున్న వాటిలో జ్ఞానవాపి, షాహి ఈద్గా, వారణాసి, మధురలోని రెండు వివాదాస్పద మసీదులు ఉన్నాయి. రెండు వారాల కిందట అజ్మీర్ దర్గా విషయంలో దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయస్థానం రాజస్థాన్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. అజ్మీర్‌లో ప్రతిరోజూ వేలమంది సందర్శించే 13వ శతాబ్దానికి చెందిన ఈ సూఫీ మందిరాన్ని హిందూ ఆలయం మీద నిర్మించారని కోర్టులో పిటిషన్ దాఖలైంది. నెల రోజుల కిందట ఉత్తరప్రదేశ్‌లోని సంభల్ 16వ శతాబ్దానికి చెందిన మసీదులో సర్వే నిర్వహించాలని కోర్టు ఆదేశించడంతో హింస చెలరేగింది. ఇందులో నలుగురు మరణించారు. సర్వే నిర్వహించాలన్న కోర్టు నిర్ణయంపై ముస్లిం సంఘాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. కోర్టులు సర్వేకు ఆదేశాలు జారీ చేసినప్పుడల్లా ఉద్రిక్తతలు తలెత్తుతున్నాయి. జ్ఞానవాపి మసీదు విషయంలోనూ ఇదే జరిగింది. 17వ శతాబ్దంలో కాశీ విశ్వనాధుడి ఆలయాన్ని కూల్చివేసి మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు మసీదు నిర్మించారని హిందూ సంఘాలు ఆరోపించాయి. జ్ఞానవాపి మసీదులో సర్వే నిర్వహించాలన్న కోర్టు ఆదేశాలను ముస్లిం సంఘాలు వ్యతిరేకించాయి. ఇది 1991 ప్రార్థనా స్థలాల చట్టానికి విరుద్ధమనేది వారి వాదన. అయితే 2022లో సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి

డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ సర్వేను ఆపాలని చెప్పలేదు. 1947 ఆగస్టు 15నాటికి ఉన్నప్రార్థనాలయాల స్వభావాన్ని మార్చడానికి ప్రయత్నించనంత వరకు, వాటిపై దర్యాప్తును 1991 చట్టం నిరోధించలేదని ప్రధాన న్యాయమూర్తి చెప్పారు. ఈ ఉత్తర్వులను అనేక మంది విమర్శించారు. వివిధ ఆరోపణల వల్ల స్థలాల చారిత్రక స్థితిని నిర్ణయించడం అనేది మతాల మధ్య ఘర్షణలను, హింసను రెచ్చగొట్టే అవకాశం ఉంది. ఒకవేళ ఈ చట్టాన్ని తొలగించినా లేక బలహీనపరిచినా అది ఇలాంటి అనేక పిటిషన్లకు గేట్లు తెరవడం లాంటిదేనని ప్రతిపక్ష నాయకులు, ముస్లిం సంఘాల నేతలు భావిస్తున్నారు. దీని వల్ల దేశంలో హిందువులు, ముస్లింల మధ్య మతపరమైన ఉద్రిక్తతలు చెలరేగే అవకాశం ఉందని అంటున్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది

-పేద ప్రజల స్వంత ఇంటి కళను నెరవేర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
-ఎక్కడ ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వకూడదు
-అత్యంత పారదర్శకంగా సర్వే చేసి లబ్ధిదారులను ఎంపిక చేయాలి
-ఇందిరమ్మ కమిటీ సభ్యులు,స్థానికుల సహకారంతో సర్వే నిర్వహించాలి
-ఇందిరమ్మ ఇళ్ల సర్వేపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలి
-ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగానే లబ్ధిదారుల ఎంపిక ఉంటుంది



**జనగామ,13డిసెంబర్,(తరంగాలు):** ఇందిరమ్మ ఇల్లు అనే కార్యక్రమం పేద వర్గాల కార్యక్రమం, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి జిల్లా అధికారులు, ఎంపిడివోలు,మండల స్పెషల్ ఆఫీసర్లతో ఇందిరమ్మ ఇళ్ల ఆప్ సర్వే పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పేద వర్గాలకు,ఇల్లు లేని నిరుపేదలకు,అర్హులైన వారికీ లబ్ధికలిగేలా సర్వే నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాల స్వంత ఇంటి కలను నిజం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని ప్రధాన కార్యక్రమంగా చేపట్టిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రతీ ఏడాది 4.50లక్షల ఇళ్లను నియోజకవర్గానికి 3వేల 500చొప్పున కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారని అన్నారు. అందులో భాగంగానే ప్రజా పాలన దరఖాస్తులలో ఇల్లు కావాలని దరఖాస్తు చేసుకున్న వాటిని ఇప్పుడు ఆప్ ద్వారా సర్వే చేస్తున్నామని,అయితే ప్రజా పాలన దరఖాస్తు చేసుకోని వారిని కూడా ఇప్పుడు దరఖాస్తు తీసుకొని వాటిని కూడా సర్వే చేయాలని తెలిపారు. జనగామ జిల్లా పరిధిలోకి వచ్చే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ 5మండలాలలో 63వేల 420 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను, స్థానికులను కలుపుకొని వారి సహకారంతో సర్వే నిర్వహించాలని, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని అన్నారు. అవసరమైతే గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పై ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామాలలో చాలా మంది ఇల్లు లేని వారు ఉన్నారని,అందులో ఉప కులాలు,సంచార జాతుల వారుకూడా ఉంటారని వారిని కూడా పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. ఇది చాలా పెద్ద ప్రక్రియ ఏమైనా చిన్న చిన్న సమస్యలు వస్తే ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించుకోవాలని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగానే లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. ఎంపిడివోలు, స్పెషల్ ఆఫీసర్లు రోజుకు రెండు గ్రామాలలో పర్యటించాలని సూచించారు. అర్హులైన నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు అందాలంటే మనమందరం కలిసికట్టుగా సమిష్టిగా పని చెయాలని కోరారు. ప్రతీ ఒక్కరూ నిబద్ధతతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు,జిల్లా పరిషత్ సీఈవో,జిల్లా అధికారులు, ఎంపిడివోలు,మండల స్పెషల్ ఆఫీసర్లు,ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే ప్రారంభం



**కేసముద్రం, డిసెంబర్ 13, (తరంగాలు)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న హామీలలో భాగంగా ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను కేసముద్రం వ్యవసాయం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,మండల స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్ రాజు,ఎంపీడీవో క్రాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ విడతల వారీగా అందరికీ ఇల్లు వస్తాయని ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. ముందుగా దరఖాస్తు చేసుకున్న వారిలో ఇల్లు లేకుండా ఖాళీ స్థలం ఉన్న పేదలకు మొదటి ప్రాధాన్యతలో ఇందిరమ్మ ఇల్లు వస్తాయని,తర్వాత ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా మంజూరు చేయడం జరుగుతుందని సంజీవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, పీసీసీ సభ్యులు దశ్రు నాయక్, ఎంఈఓ కాలేరు యాదగిరి,బండారు దయాకర్,బండారు వెంకన్న,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్,నాయకులు కొంతం శ్రీను,గంట రామ్మోహన్ రెడ్డి,గంట బాలకృష్ణారెడ్డి,కొమ్మాల జయిందర్ రెడ్డి,పెద్దగాని రవి,బొడ్డు బిక్షం,చింతనూరి చిన్న వెంకన్న,దేవరబోయిన రాజు,మేక వెంకట్ రెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి అరుణ్ జ్యోతి,కారోబార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఆప్ సర్వేను ప్రారంభించిన పాక్స్ చైర్మన్

**జఫర్గఢ్ డిసెంబర్ 13(తరంగాలు):** మండలంలోని ఓబులాపూర్, మగ్దుమ్ తండాగ్రామాల్లోఇందిరమ్మ ఇండ్ల సర్వేను తెలంగాణ ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వేను ప్రారంభించిన పాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు. ఈ కార్యక్రమంలోఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీలు మాజీ అధ్యక్షులు మాజీ వార్డ్ నెంబర్లుకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామ ప్రజలు యువకులుగ్రామపంచాయతీ సెక్రెటరీ సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## సీఎం కప్ పోటీలో జిల్లా స్థాయికి ఎంపిక



**కేసముద్రం,డిసెంబర్ 13, (తరంగాలు)** మండలంలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ విద్యార్థులు మండల స్థాయి సీఎం కప్ పోటీలలో పాల్గొని జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సెయింట్ జాన్స్ హై స్కూల్ లో గురువారం నిర్వహించిన సీఎం కప్ క్రీడలలో ఖో-ఖో విభాగంలో తమ పాఠశాలకు చెందిన బి.అనిరుద్,వి.భరత్,వి.నగేష్, కె.ప్రణయ్,హర్షిత్ మరియు వి.అజయ్ లు ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు యాకాంతం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్,పీఈటీలు డి.లక్ష్మణ్ మరియు బి.రమేష్ లు పాల్గొన్నారు.

## ఘనంగా నజీర్ జన్మదిన వేడుకలు



**జఫర్గడ్ డిసెంబర్ 13 (తరంగాలు):** కడియం ఫౌండషన్ డైరెక్టర్ డాక్టర్ నజీర్ పుట్టినరోజు సందర్భంగా వారి నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీటీసీ ల పోరం జిల్లా మాజీ అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి. కడియం ఫౌండేషన్ కు వెన్నుఎముకల ఉంటు ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపిన డాక్టర్ నజీర్. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బానోత్ రాజేష్ నాయక్, మండల కాంగ్రేస్ పార్టీయూత్ అధ్యక్షులు తాటికాయల రాజేందర్ పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ రిలే నిరాహార దీక్ష



**శాయంపేట డిసెంబర్ 12 తరంగాలు** శాయంపేట మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ రిలే నిరాహార దీక్ష మండల అధ్యక్షుడు అమరేందర్ అధ్యక్షతన మొదటిరోజు రిలే నిరాహార దీక్షను మాదాసి అబ్రహం భూ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మంద రమేష్ ధర్మ సమాజ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దీక్షలో కూర్చున్న నాయకులకి పూలమాల వేసి మొదటి రోజు దీక్ష ను ప్రారంభించడం జరిగింది. సభని ఉద్దేశిస్తూ ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షుడు మంద రమేష్ మహారాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపే ఐదు డిమాండ్లు ఉంచారు. 1, ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్యని అందించాలని ప్రతి గ్రామంలో అత్యాధునికమైన పాఠశాలలు మరియు కాలేజీనీ నిర్మించాలి. 2. ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలని, ప్రతి గ్రామంలో అత్యాధునిక హాస్పిటల్ కట్టించాలి. 3. ప్రజలందరికీ చేసుకోవడానికి వారి, వారి అర్హతను బట్టి ఉపాధిని అందించి చేతినిండా గౌరవప్రదమైన పనిని కల్పించాలి. 4. అర్హులైన వారందరికీ తాగునీటి సౌకర్యంతో ఒక ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలి. 5. అర్హులైన వారందరికీ 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లుని నిర్మించి ఇవ్వాలి. అని రాష్ట్ర ప్రభుత్వంన్ని రాజ్యాంగబద్ధమైన మౌలిక సదుపాయాలు ఈ ఐదు సదుపాయాలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

## రోడ్డు పనుల అడ్డగింపు


-నాళా నిర్మాణంతో పాటు రోడ్డు వెడల్పు పెంచాలని స్థానికుల డిమాండ్



**చెన్నూరు, డిసెంబర్ 13. (తరంగాలు)** చెన్నూరు మున్సిపల్ పరిధిలోని లైన్ గడ్డలో చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులను స్థానికులు అడ్డుకొని నిలిపివేశారు. కొద్ది రోజుల క్రితం తమ వార్డును ఎమ్మెల్యే వివేక్ సందర్శించి, 5మీటర్ల రోడ్డుతో పాటు నాళా నిర్మాణం సైతం చేపడతామని హామీ ఇవ్వగా, నేడు చెన్నూరు మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ నవాజోద్దీన్ పై అక్కసుతో ఎమ్మెల్యే మాటను దిక్కరిస్తూ, చెన్నూరు మున్సిపల్ కమీషనర్ నాళా నిర్మాణం చేపట్టకుండా 4మీటర్లకు రోడ్డు వెడల్పును కుదించాడని స్థానికులు ఆరోపించారు. తమ వార్డులో సరైన రోడ్డు, నాళాల నిర్మాణం లేక సంవత్సరాల తరబడి తీవ్ర అవస్థలు పడుతుండగా, ఎమ్మెల్యే హామీతో సంతోషించిన తమ ఆశలపై నేడు మున్సిపల్ కమీషనర్ నీళ్లు జల్లే ప్రయత్నం చేస్తున్నాడని, ఇప్పటికైనా తన తీరు మార్చుకొని నాళా నిర్మాణంతో పాటు రోడ్డు వెడల్పును 5మీటర్లకు పెంచాలని, అప్పటి వరకూ రోడ్డు పనులను అడ్డుకుంటూనే ఉంటామని వారు హెచ్చరించారు.

## మానవత్వం చాటుకున్న అడుప మహేష్

-అంధులను ఆదరించాలి
-మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్



**వరంగల్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 13,(తరంగాలు)** అందులకు ఆర్థికంగా సహాయం చేసే ఆదుకోవాలని టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్ కోరారు. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వద్ద గురువారం రాత్రి ఓ అంధుడు తన మధురమైన గానంతో జానపద పాటలు పాడుతూ బిక్షటన చేయగా ఎవ్వరు అతనికి సహాయం చేయకపోగా కనీసం చూసిన పాపాన పోలేదు. అదే సమయంలో అటువైపు వెళుతున్న అడుప మహేష్ అంధుడిని చూసి రూ.1000/- ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం అతడి కుటుంబ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మాలాంటి అందులో చాలామంది ఉన్నారని సినిమా జానపద పాటలు,మిమిక్రీ ద్వారా వచ్చే కొద్దిపాటి డబ్బులతో తమ పొట్ట నింపుకుంటామని అంధుడు తెలపడంతో మహేష్ చలించిపోయారు. అంధుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి,న్యాయం జరిగే విధంగా తన వంతు సాయం చేస్తానని మహేష్ హామీ ఇచ్చారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

## చెన్నూర్ లో బీజేపీ పార్టీ నియోజకవర్గ సభ్యత్వ సమీక్ష సమావేశం



చెన్నూర్, డిసెంబర్ 13. (తరంగాలు)
భారతీయ జనతా పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఇన్ సభ్యత సమీక్ష సమావేశం జిల్లా అధ్యక్షులు రఘునాథ్ ఎర్రబెల్లి గారి ఆధ్వర్యంలో చెన్నూరులోని పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో చెన్నూరు నియోజకవర్గంలో పాటు వేమనపల్లి మండలం సభ్యత్వం పై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎన్నికల అధికారి భద్రం లింగారెడ్డి హాజరై సమీక్షించినారు. ఈనెల 16వ తేదీ లోపు బూత్ కమిటీలను నిర్మాణం క్రియాశీల సభ్యుల చేర్పించే కార్యక్రమం పూర్తిచేసి మండల కమిటీల ఎన్నికల ప్రక్రియకు సహకరించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు రజనీర్ జైన్ దుర్గం అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు రాపర్తి వెంకటేశ్వర్, అసెంబ్లీ కన్వీనర్ అక్కల రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తుల సమ్మయ్య, సీనియర్ నాయకులు పెద్దపల్లి పురుషోత్తం, మండల అధ్యక్షులు జాడి తిరుపతి, మంత్రి రామయ్య, ఏటా మధుకర్, కౌన్సిలర్లు కమల, శ్రీనివాస్, గర్రేపెల్లి వెంకట నరసయ్య, కేవీఎం శ్రీనివాస్, కషెట్టి నాగేశ్వర్ రావు, శ్రీపాల్, శివ క్రిష్ణ, వివిధ మండలాల నుండి జిల్లా రాష్ట్ర మండల స్థాయి నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

# సమస్యల పరిష్కారానికై ఇందిరా పార్క్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి.

తరంగాలు న్యూస్ డిసెంబర్ 13 నర్సంపేట
జి ఎం పి ఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్. గొల్లకురుమల సమస్యల పరిష్కారానికై ఇందిరా పార్క్ ముందు నిర్వహించేధర్నాను జయప్రదం చేయాలనిగొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘంటజి ఎం పి ఎస్) వరంగల్ జిల్లాకార్యదర్శిపరికి మధుకర్ అన్నారుశుక్రవారంరోజున వరంగల్ జిల్లా నర్సంపేట మండం లోనీగురజాల, లక్నపల్లి, రాజపల్లి,గ్రామాలకు ఇందిరా పార్క్ ముందు నిర్వహించే ధర్నాకు సంబంధించిన కరపత్రాలను గొర్రెలపెంపకందారుల సొసైటీ అధ్యక్షులకు అందించారు, అనంతరం ముగ్గుంపురం గ్రామంలో నిర్వహించిన శ్రీబీరన్న గొర్రెల పెంపకందార్ల సొసైటీసమావేశానికి జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ ముఖ్యఅతిథిగా హాజరైమాట్లాడుతూ గొల్లకురుమల, గొర్రెల కాపర్ల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయనఅన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గొల్లకురుమల అకౌంట్లోకి రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి మొఖం చాటేసిందని ఎద్దేవా చేశారు, ఎన్నికల సందర్భంలోగొల్లకురుమల ఓట్లను ఉపయోగించుకోవడం కోసమేనా మీహామీ అని మండిపడ్డారు, రాష్ట్రంలో,జిల్లాలో గతప్రభుత్వం గొర్రెల పంపిణీ చేస్తదనే ఆశతో డిడిలు కట్టి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డీడీలు కట్టిన వారికి గొర్రెలపంపిణీ లో భాగంగా లబ్ధిదారులఅకౌంట్లోకి నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే డీడీలను వాపస్ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వందని అసాహనం వ్యక్తిత్వం చేశారు, ప్రతి గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి సొసైటీకి మూగజీవాల మేత కోసం 10ఎకరాల భూమిని కేటాయించాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన గొల్లకురుమలకు 10లక్షలఎక్స్గ్రేషియా ఇవ్వాలని, సొసైటీ భవనాల కోసం నిధులు కేటాయించాలని, తదితర డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 12న ఇందిరా పార్క్ ముందు జరిగే ధర్నాకు గొల్లకురుమలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలనికోరారు, ఈకార్యక్రమంలో శ్రీ బీరన్నగొర్రెలు, మేకలపెంపకందార్ల సొసైటీ సభ్యులు కుల పెద్ద బాల కొమురయ్య మరియు రాజ్ కుమార్ , కొమ్మశివ ఎగ్గడి రవి , కుండే రాజ్ కుమార్ , కొమ్మ కటయ్య , పైడిపల్లి బాలరాజు, కొమ్మ కుమారస్వామి, కొమ్మ చంద్రమౌళి , కొమ్మ రాజ్ కుమార్, కొమ్మరాజు s/o బాల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు శిక్షణ ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేయాలి..

-పరకాల నియోజకవర్గాన్ని సమిష్టిగా అభివృద్ధి చెద్దాం.
-సోలార్ పవర్ ప్లాంట్ , డైరీ ఫాం, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో మహిళలకు శిక్షణ ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేయాలి..
-పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి.





పరకాల డిసెంబర్ 12 తరంగాలు
వరంగల్ జిల్లా కలెక్టరేట్లో శుక్రవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి.ప్రావీణ్య లతో కలిసి రెండు జిల్లాల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పరకాల నియోజక వర్గం అభివృద్ధి పదంలో నడిపించుటకు సమిష్టి గా రెండు జిల్లాల కలెక్టర్లు సంబంధిత జిల్లా అధికారుల కృషి ఎంతో అవసరమని వారు అన్నారు. జిల్లాల్లో మహిళా సాధికారతతో చేపట్టే కార్యక్రమాలను మెక్మా, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ మహిళలను ఉపాధి అవకాశాలు పెంచుటకు నియోజకవర్గ అభివృద్ధికి సోలార్ పవర్ ప్లాంట్, డైరీ ఫామ్ ఏర్పాటు, అదేవిధంగా కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో మహిళలకు కుట్టు శిక్షణ ఇస్తూ ఉపాధి అవకాశాలు కల్పించుటకు ఏర్పాట్లు చేయాలని కోరారు.ప్రజా పాలన ప్రభుత్వం మహిళా సాధికారత లక్ష్యంగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు సముచిత స్థానం కల్పించుట కు మహిళా సాధికారత సాదించుటలో భాగంగా డైరీ ఫామ్ ఏర్పాటుకు దిశ నిర్దేశం చేయాలని అన్నారు.పరకాల నియోజకవర్గ అభివృద్ధికి మండలానికో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ భూములను గుర్తించుటకు తహసీల్దార్లు పురమాయించాలని జిల్లా కలెక్టర్లను కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో పాల ఉత్పత్తి ఎంతైనా అవసరం అని ప్రజలకు నాణ్యమైన పాలు అందించుటకు, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు డైరీ ఫాం అవసరముందన్నారు. ఉకల్, సంగెం, కాపుల కనపర్తి సొసైటి సభ్యులతో ములుకనూర్ డైరీ ని సంధర్శించడమైనదని, అందులో దాదాపు 20 వేల మంది మహిళలు విజయవంతంగా డెయిరీ ఫాంను నడిపిస్తూన్నారని, తద్వారా రోజుకు దాదాపు 60 నుండి 70 వేల పాలు ఉత్పత్తి చేసి హైద్రాబాదు తరహాలో వివిధ ప్రాంతాలకు పాలు సరఫరా చేయగలుగుతున్నారని అదే తరహా లో నియోజక వర్గం అభివృద్ధి కి జిల్లా కలెక్టర్ల తో పాటు జిల్లా యంత్రాంగం కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నారు.

## పంప్ ఆపరేటర్ కు శ్రద్ధాంజలి ఘటించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కే రాజన్న



నడికూడ డిసెంబర్ 12 తరంగాలు
శుక్రవారం రోజున నడికుడ కేంద్రంలోని నర్సక్కపల్లి అంబేద్కర్ కాలనీ చెందిన గ్రామపంచాయతీ పంపు ఆపరేటర్ కోడెపాక రాజయ్య ఇటువల అనారోగ్యం తో మృతి చెందడం జరిగింది. రాజయ్య పార్థివ దేహానికి పూల మాల నివాళ్లు అర్పించి ఆర్థిక సాయం 2000 రూపాయలు కొడపాక రాజన్న అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెపాక భాస్కర్, నర్సక్కపల్లి మాజీ వార్డ్ నెంబర్ జన్ను స్వామి, రవీందర్, సదయ్య, కోడెపాక విజేందర్, కోడెపాక భాస్కర్, మనోహర్, రాజమౌళి, రవీందర్, దేవేందర్, ప్రభాకర్, కేతపాక సమ్మయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది కోడెపాక రాజు, రమేష్, సారయ్య, వినయ్, పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు..

## అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం



పరకాల డిసెంబర్ 12 తరంగాలు
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నేడు అమలు చేసిన ఆరు గ్యారంటీల పథకాలలో భాగంగా ఇందిరమ్మ రాజ్యం - ఇంటింటి సౌభాగ్యం అనే రీతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో నిరుపేదలను గుర్తించి, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే లక్ష్యంగా చేసుకొని, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ ఆదేశాల మేరకు నేడు రెండో వార్డులో ఇంటింటి సర్వేలో భాగంగా పాల్గొన్న వార్డ్ ఆఫీసర్ రవి తో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొమ్మకంటి రుద్రమదేవి- చంద్రమౌళి ఎస్సీ విభాగం అధ్యక్షుడు 2వ వార్డ్ సోషల్ మీడియా ఇంఛార్జి బొచ్చు జెమిని, కాంగ్రెస్ నాయకులు బొచ్చు సంపత్, ఒంటేరు వరుణ్, బొచ్చు రవి కుమార్, బొచ్చు అనిల్, బొచ్చు రాజు బొచ్చు నాగరాజు, జూపాక కిషన్ పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
-స్థానిక ఎన్నికలకు పార్టీ శ్రేణులు సంసిద్ధంగా ఉండాలి
-పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి





పాలకుర్తి,13డిసెంబర్,(తరంగాలు):
ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన అందరికీ అందే విధంగా కృషి చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు.శుక్రవారం పాలకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాలకుర్తి, కొడకండ్ల,దేవురుప్పుల మండలాలకు చెందిన వివిధ గ్రామాల నాయకులతో కలిసి మండల స్థాయి సమీక్షా సమావేశంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు.ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించే విధంగా కృషి చేయాలని అన్నారు.పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనే విధంగా కార్యకర్తలను ప్రోత్సహించాలని,పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు,గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అందరూ సమన్వయంతో పని చేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లి అందరికీ అవగాహన కల్పించాలని కోరారు.క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకొని పనిచేయాలని కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో ఏఎంసీ మార్కెట్ చైర్మన్లు హనుమాండ్ల తిరుపతి రెడ్డి,మంజుల భాస్కర్,బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, సీనియర్ రాఘవరావు, ముఖ్య నాయకులు, గ్రామ ముఖ్య నాయకులు,స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## బ్లడ్ డోనర్స్ సేవలు అమోఘం



నారాయణఖేడ్,తరంగాలు
నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ గ్రూపు సభ్యులు కేవలం తెలంగాణ రాష్ట్రమే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడ ఎవరికి రక్తం అవసరమున్న తామున్నామంటూ అవసరం ఉన్నవారికి రక్తదానం చేస్తున్నారు. ముషీరాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నారాయణఖేడ్ మున్సిపాలిటీకీ చెందిన బాలింతకు అత్యవసరంగా A పాజిటివ్ రక్తం అవసరం ఉంటే నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ గ్రూపు సభ్యులు దత్తు శుక్రవారం ముషిరాబాద్ ఆసుపత్రికీ వెళ్లి 9వ సారి రక్తదానం చేశారు.ఈ సందర్భంగా నారాయణఖేడ్ బ్లడ్ డోనర్ వ్యవస్థపాకులు ముజాహెద్ చిస్తీ ధన్యవాదములు తెలియజేశారు.

# పదవ తరగతిలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



**జఫర్గడ్ డిసెంబర్ 13(తరంగాలు):** వచ్చే ఏడాది మార్చిలో జరుగనున్న పదోతరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని హిమ్మత్ నగర్ మాజీ సర్పంచ్ తాటికాయల అశోక్ అన్నారు.మండలం లోని హిమ్మత్ నగర్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు వరంగల్ రోటరీ క్లబ్ వారి సౌజన్యంతో హిమ్మత్ నగర్ గ్రామస్తుడు, వరంగల్ రోటరీ క్లబ్ జాయింట్ సెక్రటరీ ముస్కు భాస్కర్ రెడ్డి సహకారంతో ఆల్ ఇన్ ఇన్ పుస్తకాలను అదేవిధంగా పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు దామెర ఉపేందర్ తమ తండ్రి పేరు మీద నెలకొల్పిన దామెర కొమురయ్య ఫౌండేషన్ పక్షాన ఇంగ్లీషు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాష్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన అశోక్ మాట్లాడుతూ ఈ ఆల్ ఇన్ వన్ ఇంగ్లీషు మెటీరియల్ ఉపయోగించుకుని విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. అతిథిగా విచ్చేసిన మాజీ ఎంపీటీసీ సభ్యురాలు యార నీలమ్మ సోమిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు ఇస్తానని ప్రకటించారు. జీహెచ్ఎమ్ మంగు జయప్రకాష్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో పాఠశాల విద్య అపురూపమైన దశ అని పదేండ్లు చదివిన విద్యకు సార్ధకత పదోతరగతి వార్షిక పరీక్షలలో ఉత్త5ఫలితాలు సాధించడం వల్లనే లభిస్తుందన్నారు.ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన ముస్కు తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది పదోతరగతి విద్యార్థులు శ్రద్ధగా చదివి అందరూ ఉత్తీర్ణులు కావాలని, గ్రామానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. దామెర ఉపేందర్ మాట్లాడుతూ తన ఫౌండేషన్ పక్షాన ఇచ్చిన ఇంగ్లీషు స్టడీ మెటీరియల్ ఉపయోగించుకుని ఇంగ్లీషు సబ్జెక్టులో నూటికి నూరు మార్కులు సాధించాలని అన్నారు.అనంతరం పాఠశాలలో పదోతరగతి చదువుతున్న 31మంది విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ మరియు ఇంగ్లీషు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. విద్యార్థులు వరంగల్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు కురువెళ్ల రాజగోపాల్ కార్యదర్శి గంట వేణుగోపాల్ కోశాధికారి కృష్ణమోహన్ జాయింట్ సెక్రటరీ ముస్కు భాస్కర్ రెడ్డి దామెర ఉపేందర్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పసునూరి కవిత, గాదె వెంకటస్వామి,పొరిక మంజుల, ప్రశాంత,గ్రామస్తుడు మెరుగు రమేశ్ గౌడ్,విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్రాంతి నాటికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ నమూనా పూర్తి







**-రాష్ట్రంలో 580 ఇందిరమ్మ ఇళ్ల మోడల్ హౌస్ నిర్మిస్తున్నాం**

**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలు యాప్ లో నమోదు**

**-డిసెంబర్ చివరి వరకు ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల వివరాల సేకరణ పూర్తి**

**-రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే లక్ష్యం.**

**-కూసుమంచి పర్యటనలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**పాలేరు ఆర్సీ.13డిసెంబర్ (తరంగాలు). కూసుమంచి :** రాబోయే సంక్రాంతి నాటికి కూసుమంచి మండలంలో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి అవుతుందని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి కూసుమంచి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో రూ. 5 లక్షల రూపాయల అంచనా విలువతో చేపట్టనున్న ఇందిరమ్మ ఇళ్లు మోడల్ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడిచిన నేపథ్యంలో ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్, రాజధాని హైదరాబాద్ లో ఘనంగా ఉత్సవాలు జరుపుకున్నామని, ఇందులో భాగంగా రాబోయే నాలుగు సంవత్సరాలలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నెరవేర్చేందుకు డిసెంబర్ 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా యాప్ ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 లక్షల మంది ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారని, వీటిలో అర్హులైన దరఖాస్తులను ఎంపిక చేసి మొదటీ విడత ప్రభుత్వం మంజూరు చేసే నాలుగున్నర లక్షల ఇండ్ల క్రింద ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా పేదలు ప్రస్తుతం నివసించే గుడిసె, షెడ్డు, టార్పాలిన్ కవర్ ఇళ్లు ఫోటో తీసుకొని వివరాలు నమోదు చేయడం జరుగుతుందని, యాప్ లో నమోదు చేసిన వివరాల ప్రకారం బహు పేదలను ఎంపిక చేసి మొదటి విడత లబ్ధి చేకూరుస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల క్రింద సొంత ఇంటి స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం 4 విడతలలో అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిల స్థాయికి చేరగానే లక్షా పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల సహాయం అందుతుందని, ప్రతి దశలో ఇంటి నిర్మాణ పురోగతి వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం నమూనాల నిర్మాణం కోసం మొదట డోర్నకల్ నియోజకవర్గంలోని ఎంపీడీవో కార్యాలయంలో శంకుస్థాపన చేయడం జరిగిందని, కూసుమంచి మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మరో నమూనా ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 580 ఇందిరమ్మ మోడల్ హౌస్ ఇండ్లు నిర్మిస్తామని అన్నారు. సంక్రాంతి నాటికి కూసుమంచి మండల కేంద్రంలోని మోడల్ హౌస్ నిర్మాణం పూర్తవుతుందని అన్నారు.మోడల్ హౌస్ ను పరిశీలించి తక్కువ ధరతో నాణ్యతతో ఇల్లు ఎలా కట్టాలో పేదలు పరిశీలించి వారి స్థలాలలో నిర్మించుకోవాలని మంత్రి సూచించారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, 3 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల వివరాలు సేకరణ జరిగిందని, డిసెంబర్ చివరి వరకు ప్రతి దరఖాస్తుదారుని వివరాలు సేకరణ పూర్తవుతుందని అన్నారు.గతంలో దరఖాస్తు చేసుకొనని కుటుంబాలు ఉంటే ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు సమర్పించవచ్చని, గతంలో దరఖాస్తు చేసుకున్న వారు మరణిస్తే, ఆ కుటుంబ సభ్యులు దరఖాస్తు సమర్పించాలని మంత్రి తెలిపారు. వివిధ కారణాలు చూపి ప్రజలకు ఇండ్లు ఎగ్గొట్టే ఉద్దేశం ప్రజా ప్రభుత్వానికి లేదని, రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు తగ్గకుండా నిర్మించాలని ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సామాగ్రి ఎటువంటి ఇబ్బంది రాకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. పేదవాడి చిరకాల కోరిక సొంతింటి కలను నెరవేర్చే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి అన్నారు.

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ...**

ఇందిరమ్మ ఇండ్ల డెమో యూనిట్ నిర్మిస్తున్నందున చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ద్వారా 3 లక్షల 57 వేల 869 మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్జీలు పెట్టుకున్నారని, 16 శాతం మేర ఈ దరఖాస్తుల స్క్రూటిని పూర్తయిందని, మంత్రి ఆదేశం మేరకు డిసెంబర్ నెలాఖరు వరకు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తవుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని మంత్రి ఆదేశించారని, క్షేత్రస్థాయిలో వాస్తవిక పరిస్థితులను గమనించి నిరుపేదలైన అర్హులకు మొదటి విడతలో ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. నెల రోజుల వ్యవధిలో ఇందిరమ్మ ఇండ్ల డెమో యూనిట్ నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నమూనా నిర్మాణం దగ్గర మేస్త్రీ లకు వర్క్ షాప్ పెట్టి నాణ్యమైన ఇండ్ల నిర్మాణంపై శిక్షణ అందించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో వర్గాలు, కులాలు, మతాలకతీతంగా ప్రతి ఒక్కరికి సొంత ఇళ్ళు ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు నిర్విరామంగా కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్లు సీతారాములు, హరినాథ బాబు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మండల ప్రత్యేక అధికారిణి శ్రీలత, హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, పీఆర్ ఈఈ వెంకట్ రెడ్డి, కూసుమంచి మండల ఇన్ చార్జ తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**తెలంగాణ న్యూస్ .డిసెంబర్ 13**

ఖానాపురం మండలం అశోకనగర్ గ్రామానికి చెందిన అనిల్-రవళి ల వివాహా వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, చెన్నారావుపేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్ గౌడ్, జిల్లా యువ మోర్చ కార్యదర్శి ఎర్ర రాజు, ఖానపురం మండల నాయకులు రాధారపు అశోక్, ఈసం లక్ష్మీనారాయణ, చెన్నరావుపేట మండల సోషల్ మీడియా ఇన్చార్జి కీసరి సాంబరాజు, బోయిన రాకేష్, దయ్యాల ప్రవీణ్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## 010 తక్షణమే అమలు చేయండి




**కేసముద్రం,డిసెంబర్ 13, (తరంగాలు)**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల ఆదర్శ పాఠశాల లంచ్ విరామంలో పీ.ఎం. టి. ఎ సంఘ ఆదేశాల మేరకు ఈరోజు కలవల ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయ బృందం 010 ద్వారా నెల నెల జీతాలు విడుదల చేయాలి నోషనల్ ఇంక్రిమెంట్ అప్గ్రేడ్ జూనియర్ లెక్చరర్ ప్రమోషన్ కారుణ్య నియామకాలు తదితర అంశాలపై నిరసన వ్యక్తం చేశారు దుర్గాప్రసాద్, చంద్రమోహన్,చంద్రశేఖర్, నాగరాజు, వీరబాబు,పూర్ణ ప్రసాదు,పార్ధసారథి, శ్వేత, శ్రీదేవి,జయరేక,విజయ, కుమారి,నరసయ్య,సోమయ్య, రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు సంఘ సభ్యుల కుటుంబాలకు బీమా సొమ్ము అందజేత





**తరంగాలు /సంగెం**

మండలంలోని మొండ్రాయి గ్రామంలోని భారతీయ పురుషుల పొదుపు సంఘం సభ్యులు గూడ రమణ,పెండ్లి సంపత్ ఇటీవల మృతి చెందారు. వారికి ఇవ్వవలసిన అభయ నిధి విపత్సహాయం, ఇన్సూరెన్స్, బోనస్,పొదుపు కలిపి గూడ రమణ భార్య స్రవంతికి79,401రూపాయలను, పెండ్లి సంపత్ భార్య పద్మకు 1,03,324/- రూపాయలను సంఘ అధ్యక్షుడు దేవులపల్లి రాజు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు యార సూరయ్య, పాలకవర్గ సభ్యులు రాములు, మురళి, చిరంజీవి, రాజయ్య, కొమురయ్య, యాకయ్య, గణకుడు పెండ్లి పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ చేయాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డి కి.. వినతి పత్రం అందజేసిన సిపిఎం నాయకులు...



**పాలేరు ఆర్సీ. 13డిసెంబర్ (తరంగాలు).**

రాష్ట్రవ్యాప్తంగా రూ.2 లక్షల వ్యవసాయ పెట్టుబడుల కోసం వివిధ బ్యాంకుల్లో రుణం తీసుకున్న రైతులందరికీ తక్షణమే అమలు చేయాలని, అలాగే ఇంతవరకు రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేయాలని కోరుతూ.. శుక్రవారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సిపిఎం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతులకు ఎక్కడెక్కడ.. రుణమాఫీ కాలేదో.? పరిశీలించి, రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ అమలు అయ్యేవిధంగా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్(రాజు) పాలేరు డివిజన్ నాయకులు మల్లెల సన్మాతరావు, యడవల్లి రమణారెడ్డి, బిక్కసాని గంగాధర్, చేగొమ్మ సొసైటీ చైర్మన్ బడేటి శీను,మండల కమిటీ సభ్యులు కర్ణబాబు,పందిరి వీరారెడ్డి, తాళ్లూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

తరంగాలు
Tharangalu Daily News Paper

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ విడుదల చేయాలి

**-ఖమ్మం జిల్లాలో యూనివర్సిటీ చేయాలి. పి డి ఎస్ యు డిమాండ్**

**-విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వినతిపత్రం అందజేసిన పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ..**



**పాలేరు ఆర్సీ.13డిసెంబర్(తరంగాలు).**
పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి మస్తాన్ మాట్లాడుతూ. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగానికి ఎక్కువ శాతం నిధులు కేటాయించాలని .పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ విడుదల చేయాలని. అద్దె భవనాల్లో నడుపుతున్న హాస్టల్స్ మరియు గురుకులాలకు సొంత భవనాలను ఏర్పాటు చేయాలని. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యా సంస్థలలో నాణ్యమైన భోజనం అందించి,ఫుడ్ నుంచి విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని .ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు గుర్తింపు రద్దు చేయాలని. అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీ రియంబర్స్మెంట్ విడుదల చేయాలి .గిరిజనుల యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి. అలాగే గత టిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించినట్లుగానే , కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మోసపూరితమైన హామీలతో పబ్బం గడుపుతున్నారని . ఇచ్చిన హామీల అమలుకు పూనుకోకపోగా తిరిగి విద్యార్థులపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ విద్యార్థులను భయాందోళనకు గురిచేస్తూ కేసులు పెడుతూ అణచివేతతో విద్యార్థి ఉద్యమాలను వెనక్కి కొట్టొచ్చని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పగటి కలలు కంటుందని. తక్షణమే రేవంత్ రెడ్డి విద్యార్థుల వ్యవహరిస్తున్న తీరును మార్చుకొని . పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని , శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను ,కళాశాలలను గుర్తించి నూతన భవనాలను నిర్మించాలని, విద్యను మెరుగుపరచాలని లేనియెడల విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేస్తామని అన్నారు. విద్య రంగ సమస్యలు పరిష్కరించని పక్షాన పిడిఎస్యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని అవసరమైతే అసెంబ్లీని ముట్టడిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు సాగర్, రవి, భాను తదితరులు పాల్గొన్నారు.

## పోశాల రుక్కమ్మకు నివాళులు అర్పించిన ఎర్రబెల్లి స్వర్ణ దంపతులు



**వర్దన్నపేట,13డిసెంబర్,(తరంగాలు):**
వర్దన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్ తల్లి పోశాల రుక్కమ్మ ప్రధమ సంవత్సరికం కార్యక్రమంలో వరంగల్ నగర మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరద రాజేశ్వర్ రావు పాల్గొని రుక్కమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వర్దన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,ఇల్లంద శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ మైదం బుచ్చిమల్లు, ఐనవోలు దేవస్థానం మాజీ చైర్మన్ సట్ల కుమారస్వామి,మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మొహమ్మద్ అక్బర్,కాంగ్రెస్ ల్యాబర్తి గ్రామపార్టీ అధ్యక్షుడు భాస్కర్, కొత్తపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి యాదగిరి,మరుపట్ల సాయి, ఇల్లంద దేవస్థానం డైరెక్టర్ గుంటి కుమారస్వామి, పార్టీ సీనియర్ నాయకులు గడ్డం సమ్మయ్య,మాజీ గౌడ సంఘం అధ్యక్షులు సమ్మెట యాకయ్య,తాటికాయల రాములు,దుప్పెల్లి ఏలియ,సమ్మెట కుమారస్వామి, గుజ్జ రవీందర్ రెడ్డి,ఎద్దు రాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# దళితుల సమస్యల పరిష్కారానికి, రాజ్యాంగ రక్షణ కొరకు కెవిపిఎస్ పోరాటం

**-ఫ్రాక్షన్ కమిటీ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్**




**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 13 (తరంగాలు)**
కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఫ్రాక్షన్ కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో జరిగింది, ఈ సమావేశంలో సంపత్ మాట్లాడుతూ...కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుంటున్నాయని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణ పేరుతో అన్నదమ్ముల లాంటి మాల మాదిగల మధ్య విభజనలు సృష్టించారని,భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అయిన ఈ కులాల సుడిగుండంలో మా కులం వాడని ఒకరు మా కులం వాడని ఒకరు కొట్టుకుంటుంటే అగ్రకుల మనువాద ఫాసిస్టు పాలకులు సంబరపడిపోతున్నారని,కెవిపిఎస్ నాయకులు కార్యకర్తలు విభజించే రాజకీయాల జోలికి వెళ్లకుండా దళిత వర్గాన్ని ఐక్యంగా ఉంచేందుకు ప్రయత్నించాలని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల ప్రభుత్వ భూమి,ఇందిరమ్మ ఇండ్లు,ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన దళితులకు పంచాలని,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయహస్తం పథకం అమలు చేయాలని,ప్రతి నెల 30వ తేదీన పౌర హక్కుల దినం పాటించి కుల మతాలకతీతంగా చైతన్య పరుస్తూ సమ సమాజం దిశగా ఈ సమాజాన్ని జాగృతం చేయాలని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో భారత రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మాన్ని ప్రవేశపెట్టాలని తీవ్రంగా ప్రయత్నిస్తుందని అన్ని వర్గాలకు హక్కులను లేకుండా చేసే ఈ మనుధర్మాన్ని ప్రతిఘటించి రాజ్యాంగాన్ని రక్షించుట కొరకు కేవీపీఎస్ అలుపెరుగని పోరాటం చేస్తుందని,ఆ పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు కలిసి రావాలని కోరారు,జనవరి 3 సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కులాంతర వివాహాల వేదిక జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు,30వ తేదీన దళితుల సమస్యలపై కలెక్టరేట్ కు వినతి పత్రం ద్వారా సమస్యల పరిష్కారం,అదేవిధంగా ఉద్యమం చేస్తామని తెలియజేశారు.ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం అశోక్,ఉపాధ్యక్షుడు దూడపాక రాజేందర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల సమస్యలను పరిష్కరించాలి

**-ఏఐఎస్ఎఫ్**





**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 13 (తరంగాలు)**
ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాల సందర్శన హనుమకొండ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల చరణ్,జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ లు డిమాండ్ చేశారు.శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక లష్కర్ బజార్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పరిస్థితిని, పాఠశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల చరణ్,జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ లు మాట్లాడుతూ లష్కర్ బజార్ లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొత్తం 600 మంది విద్యార్థులు ఉన్నారని,మొత్తం 16 తరగతి గదులు ఉన్నాయని, విద్యార్థులకు అనుగుణంగా తరగతి గదులు,విద్యార్థులకు సరైన మూత్రశాలలు మరుగు దొడ్లు,మౌళిక సదుపాయాలు లేనందువల్ల విద్యార్థులు ఆనేక అవస్థలు పడుతూ ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకం బిల్లులు గత 4 నెలలుగా విడుదల కాకపోవడంతో మధ్యాహ్న భోజన కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.వెంటనే ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠశాలపై ప్రత్యేక దృష్టి సారించి పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కే.కుషాల్,అభి,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


## ఇకనుండి అన్ని ఇక్కడే

**-కార్డు కోసం ఎవరికి డబ్బులు ఇవ్వొద్దు**




**నారాయణఖేడ్,డిసెంబర్ 13 (తరంగాలు)**
నారాయణఖేడ్ పట్టణంలోని సహాయ కార్మిక శాఖ అధికారి కార్యాలయంలోనే ఇకనుండి అన్ని ఆన్లైన్ సేవలు అందించనున్నట్లు సహాయ కార్మిక అధికారి గిరిరాజు అన్నారు.శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ..తాను అధికారిగా బాధ్యతలు చేపట్టిన తరువాత కార్మికుల సౌకర్యం కోసం కార్యాలయంలోనే కంప్యూటర్ ను ఏర్పాటు చేసి కొత్త లేబర్ కార్డు,పాత కార్డు రినివల్,ఇతర పథకాలు అన్ని ఇక్కడనే ఆన్లైన్ చేసుకోవచ్చు అన్నారు. ఇంతకుముందు ప్రతీ పనికి సంగారెడ్డి జిల్లా కార్యాలయానికి వెళ్లాల్సి ఉండగా ఇప్పుడు ఆ అవసరం లేదు అన్నారు.కొత్త కార్డుకోసం మరియు ఇతర పథకాల కోసం కార్మికులు ఎవ్వరు కూడా డబ్బులు ఇవ్వరాదు అన్నారు. మంచి ఉద్దేశంతో ప్రభుత్వం నిర్మాణరంగా కార్మికుల కోసం పథకం రూపొందించింది కాబట్టి తెల్లరేషన్ కార్డు ఉన్నవారు ప్రతీ ఒక్కరు ఈ పథకాలకు అర్హులు అన్నారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సాయులు,అటెండర్ నర్సింలు తదితరులు ఉన్నారు.

## మల్లన్న జాతరకు రావాలంటూ ఆహ్వానం



**నారాయణఖేడ్,డిసెంబర్ 13 (తరంగాలు)**
నారాయణఖేడ్ మండలంలోని అనంతసాగర్ గ్రామంలో ఈనెల 15న జరిగే మల్లన్న జాతర మరియు కళ్యాణ మహోత్సవానికి రావాలంటూ ఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం. భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఖేడ్ మండల అధ్యక్షులు పరమేష్ లు ఎమ్మెల్సీ కవితకు శుక్రవారం ఆహ్వాన పత్రిక అందజేశారు.అదేవిధంగా ఖేడ్ తాజా రాజకీయాలపై చర్చించారు.ఆహ్వానాన్ని మన్నించి తప్పకుండ మల్లన్న జాతరకు వస్తానని ఆమె హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.వారితో పాటు అనంతసాగర్ మాజీ సర్పంచ్ కుమ్మరి సిద్దు ఉన్నారు.

## వరంగల్ కోట లో ఓ భామ అయ్యో రామ సినిమా షూటింగ్



**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 13 (తరంగాలు)**
కలర్ ఫోటో ఫేం హీరో సుహాస్, హీరోయిన్ మాళవిక,సహ హీరోయిన్ నయని పావని, కామెడియన్ సాత్విక్ ఆనంద్ లు నటీనటులుగా,హరీష్ నల్ల,ఆనంద్ గాదెగొని నిర్మాతలుగా,రామ్ గోదాల దర్శకత్వంలో పలు సన్నివేశాలను చిత్రీకరించారు,ఈ సందర్భంగా మూవీ ప్రొడక్షన్ మేనేజర్ డాక్టర్ మేడారపు సుధాకర్ మాట్లాడుతూ వరంగల్ కోట,ఏకశిల గుట్ట,గుండు చెరువు, పార్కు పరిసరాలలో వరంగల్,హనుమకొండ,జనగామ లోని పలు ప్రాంతాలలో ఈ నెల డిసెంబర్ 8 వ తారీఖు నుండి షూటింగ్ ఉంటుందని,ఈ సినిమా లో వరంగల్ లోకల్ ఆర్టిస్టులకు ప్రాధాన్యత ఇస్తున్నామని,చక్కటి ప్రేమ కథ సినిమా అని అన్నారు

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# ఫ్లాట్ ఫామ్ పై మరిచిపోయిన బ్యాగు ..

**-నగదు, బంగారం, సెల్ఫోన్ ఉండడంతో బాధితులకు అప్పగించిన రైల్వే పోలీసులు**




**డిసెంబర్ 13 (తరంగాలు)-కంఠేశ్వర్**
నిజామాబాద్ నగరంలోని రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే స్టేషన్ లో నగదు, బంగారం, సెల్ ఫోన్ గల బ్యాగును ప్లాట్ ఫామ్ పై మర్చిపోయిన బాధితులకు పిలిపించి అప్పగించినట్లు రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ సాయి రెడ్డి శుక్రవారం తెలిపారు. ఎస్సై సాయి రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..ఉదయం 7 గంటల ప్రాంతంలో రైల్వే స్టేషన్లో రైల్వే పోలీసులు డ్యూటీ లో భాగంగా ప్లాట్ ఫార్మ్ పై చెక్ చేయగా వారికి ఒక బ్యాగ్ కనిపించగా వెంటనే అక్కడ ఎవరైనా ఉన్నారేమో అనీ కొద్దిసేపు చూసి ఎవరూ లేనందున ఆ బ్యాగ్ను పోలీస్ స్టేషన్ కు తీసుక వచ్చి బ్యాగ్ చెక్ చేయడం జరిగిందన్నారు. అందులో ఐదు వందల నోట్లు ఒక లక్ష ఎనిమిది వేయిల ఐదు వందల రూపాయలు, ఒకటిన్నర తులాల బంగారు చైన్ అలాగే అర్ధ తులం ఉంగరం, బట్టలు, ఫోన్ ఉందని తెలిపారు. వెంటనే ఆ ఫోన్ ద్వారా అందులో ఉన్న ఎటిఎం కార్డు ద్వారా వారిని కనుక్కొని పిలిపించామన్నారు. అతని పేరు మామిడాల నర్సయ్య జగిత్యాల జిల్లా తెలియజేశాడు. వారు ముంబై నుండి నిజామాబాదు కు శుక్రవారం వచ్చి వారి దగ్గర ఉన్న అన్ని బ్యాగులు తీసుకొని కార్ లో వెళ్లుచు ఇక్కడ ఒక బ్యాగు మరచి పోయినాము అని తెలియజేశారు. బ్యాగులో ఉన్న డబ్బులు, బంగారం, చైన్, రింగు అన్ని రీసెప్ట్ తీసుకొని ఫోటో తీసుకొని అప్పజెప్పడం జరిగిందన్నారు. బ్యాగును భద్రం చేసి బాధితులకు అప్పగించేందుకు కృషిచేసిన హెడ్ కానిస్టేబుల్, సీనా నాయక్ కానిస్టేబుల్, ఆర్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ పాష లను ప్రత్యేకంగా అభినందించారు.

# చెవిలో పువ్వులు పెట్టుకొని ఉద్యోగుల నిరసన..

**-కొనసాగుతున్న ఎస్ఎస్ఏ సమ్మె**
**-సమ్మెకు పెరుగుతున్న మద్దతు**




**డిసెంబర్ 13 (తరంగాలు)-ఆదిలాబాద్ టౌన్**
సమగ్ర శిక్ష ఉద్యోగుల సర్వీస్లను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న సమ్మె కొనసాగుతోంది. సమ్మెలో భాగంగా శుక్రవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం శిబిరం వద్ద ఉద్యోగులందరు చెవిలో పెట్టుకొని వినూత్న నిరసన తెలిపారు. ఉద్యోగులు సమ్మె చేపడున్న కూడా ప్రభుత్వ స్పందించుకోవడం దారుణమని అన్నారు. కాగా సమ్మెకు పలువురు తమ మద్దతు తెలియజేశారు. బహుజన్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి, జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్, నేతలు యాదయ్య, పురుషోత్తం, మహేందర్, రవీందర్, టిఎస్ టి టి ఎఫ్ నేతలు నరేష్ చంద్రకాంత్, సిపిఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి కృష్ణారావు, తదితరులు శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు.

**ఉద్యోగుల సమ్మెకు ఎస్టీయూ మద్దతు..**
కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం నిర్వహిస్తున్న సమ్మెకు ఎస్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మూగ శ్రీనివాస్, అశోక్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బెజ్జంకి రవీంద్ర ఆధ్వర్యంలో ఎస్టియు జిల్లా శాఖ సమ్మె శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా శిబిరాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు మూగ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గత 18 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో జీవితాలను వెల్లదీస్తున్నటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లైన ఉద్యోగ భద్రత, వేతనాల పెంపు పరిష్కారమయ్యే వరకు పోరదుదామని అన్నారు. అలాగే ఉద్యోగ భద్రత ప్రక్రియ ఆలస్యం అయిన పక్షంలో కనీస వేతనం వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేస్తూ రెగ్యులర్ చేయాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్టియు ఆదిలాబాద్ అర్బన్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ చంద్రశేఖర్, పోచారెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు బత్తురి సత్యనారాయణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

**సమ్మెకు ఏఐటీయూసీ నాయకుల మద్దతు..**
సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చెయ్యాలని అప్పటి వరకు పే స్కేల్ కల్పించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి విలాస్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న సమ్మెకు శుక్రవారం ఏఐటీయూసీ నాయకులు మద్దతు తెలియజేశారు. భావి తరానికి బంగారు బాటలు వేసేది విద్యా అయినప్పటికి అదే శాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులకు కనీస ఉద్యోగ భద్రత లేకుండా నిజ జీవితంలో అనేక ఒడిదొడుకులను ఎదుర్కొంటున్నరన్నారు. విద్యాశాఖలోని సమగ్ర శిక్షా ఉద్యోగులు మన రాష్ట్రంలోని విద్యారంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. అంతే కాకుండా ఈ సమగ్ర శిక్షా లో క్రింది విధంగా రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ మరియు వ్రాత పరీక్షా ద్వారా జిల్లా కలెక్టర్ గారు ఛైర్మన్ ఉన్న కమిటిచే ఇంటర్వ్యూలలో కనబర్చిన ప్రతిభ ఆధారంగా ఎంపికై వివిధ స్థాయిలలో ఉన్నారు ఐనా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోక పోవటం చాలా బాధాకరని అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్, నాయకులు ఉన్నారు.

# పట్ట కలిగిన ఇండ్ల లబ్ధిదారునికి ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**-రామన్నగూడెం ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు భూ పంపిణీ చేయాలి**
**-తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా వినతి పత్రం**
**-ఇళ్ల స్థలాలు తక్షణమే పంపిణీ చేయాలని**
**-సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న**



**డిసెంబర్ 13 (తరంగాలు)-నెల్లికుదురు**
మండలంలోని రామన్నగూడెం గ్రామంలో గతంలో నిరుపేదలకు పట్టాలు ఇచ్చిన ప్రతి లబ్ధిదారునికి ఇళ్ల స్థలాలు తక్షణమే కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గునిగంటి రాజన్న ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు గ్రామస్తులతో కలిసి సీపీఐ(ఎం) మండల ఆధ్వర్యంలో కొంత సేపు ధర్నా నిర్వహించి తహసిల్దార్ కుడిచింతల రాజుకు వినతిపత్రాన్ని గురువారం అందించారు. ఈ సందర్భంగా ఆయన సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు తో కలిసి మాట్లాడుతూ.. మండలంలోని రామన్నగూడెం గ్రామంలో గతంలోని 1998వ సంవత్సరం అప్పటి ప్రభుత్వ హాయంలో ఇళ్ల స్థలాలు లేని మీరు పేదల కోసం ప్రభుత్వం భూమిని కొనుగోలు చేయడం జరిగింది అని అన్నారు. రామన్నగూడెం గ్రామంలో నిరుపేదలను గుర్తించి ఆ రోజుల్లో 60 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ప్రభుత్వపరంగా పట్టలు ఇచ్చి కాగితాలకే పరిమితం చేసి ఆ భూమిని పంపిణీ చేయడంలో రెవెన్యూ అధికారులు పూర్తి విఫలం చెందారని ఆరోపించినట్లు తెలిపారు. అప్పటినుండి ఇప్పటివరకు ఏ ప్రభుత్వం అధికార పరిపాలనకు వచ్చిన లబ్ధిదారులను మభ్యపెట్టి వారి వారి పబ్బం గడుపు కోవటం కోసం పాలకులు మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చెందారు. గత అనేకసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు లబ్ధిదారులు తమ గోడును వెళ్ళబోసుకున్న ఆ సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్య వైఖరి ధోరణి అవలంబించారని తెలిపారు. ఇళ్లస్థలాల భూమి ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించి న స్థానిక రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం సరైన కాదని అన్నారు. తక్షణమే భూ అక్రమన చేసిన వ్యక్తిని రెవెన్యూ అధికారులు తక్షణమే తొలగించాలని ఆ భూమిని తాసిల్దారు కార్యాలయం నుంచి పొందిన పట్ట కాగితం కలిగిన ప్రతి ఒక్కరికి పంపిణీ చేసి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు నాయకులు బాబు గౌడ్ లబ్ధిదారులు నరసయ్య మైస రాములు బండి సోమయ్య సైదమ్మ జయమ్మ ప్రభాకరు పద్మ వెంకటయ్య వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 13 (తరంగాలు)**
శేరిలింగంపల్లి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రూ. 1 కోటి 43 లక్షల వ్యయంతో శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన..పాపిరెడ్డి నగర్, రాజీవ్ గృహకల్ప, నెహ్రూ నగర్, మస్జీద్ బండ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల నుండి సైబర్ మీడోస్ వరకు నూతనంగా చేపట్టే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..శేరిలింగంపల్లి డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దీక్షుచిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, పాపిరెడ్డి నగర్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి, యాదా గౌడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, వార్డ్ మెంబర్ రామ్ బాబు, పురం విష్ణు వర్ధన్ రెడ్డి, పద్మ రావు, సురభి కాలనీ ప్రెసిడెంట్లు చంద్ర శేఖర్, వెంకట్ రెడ్డి, బస్వయ్య, కుటుంబరావు, సత్యనారాయణ, మూర్తి, మహిళలు భాగ్యలక్ష్మి, సౌజన్య, సుజాత, కళ్యాణి, లక్ష్మి, కుమారి, జయమ్మ, తదితర కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యాస్ హై స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్...

**పలు రకాల వంటలతో అలరించిన విద్యార్థులు..**





**షాద్ నగర్, డిసెంబర్ 13 (తరంగాలు)**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని అభ్యాస్ హైస్కూల్లో విద్యార్థులు ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ వంటలను స్వయంగా చేసి.. తోటి విద్యార్థులకు తినిపించారు. భారతదేశంలోని పలు రాష్ట్రాలకు సంబంధించిన వంటలను కొందరు విద్యార్థులు స్వయంగా... మరికొందరు వారి తల్లిదండ్రుల సహాయంతో తయారు చేశారు...ముఖ్యంగా అటు నార్త్ ఇండియన్.. ఇటు సౌత్ ఇండియన్ వంటలతో పాటు.. రకరకాల స్వీట్స్ తయారు చేసీ అందరినీ ఆకర్షించారు.. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో సృజనాత్మక శక్తి తో పాటు... వారు మానసికంగా ఎంతో దృఢంగా తయారవుతారని అబ్యాస్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ఉమాదేవి అన్నారు...ఇలాంటి కార్యక్రమాల పట్ల విద్యార్థులను ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులను.. ఉపాధ్యాయులను.. అభ్యాస్ స్కూల్ యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో అభ్యాస స్కూల్ డైరెక్టర్లు శివ కుమార్..శశికాంత్.. మధు.. శేఖర్.. శివరాములు.. రెహమాన్.. తదితరులు పాల్గొన్నారు..

## ఇబ్రహీంపట్నం లో మెప్మా ఉద్యోగులు ముందస్తు అరెస్ట్




**రంగారెడ్డి జిల్లా డిసెంబర్ 13 (తరంగాలు)**
పట్టణ పెద్దరిక నిర్మూలన పథకం (మ్యాప్మా) ఇబ్రహీంపట్నం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పట్టణ పేదరిక నిర్మూలన పథకం ఉద్యోగులు మాట్లాడుతూ తొమ్మిది నెలలుగా మాకు జీతాలు ఇవ్వడం లేదని తమ సమస్యలు పరిష్కరించాలని జిల్లా అధికారిని కలవడానికి వెళ్తున్న మెప్మా ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం పోలీసులు హౌస్ అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం స్టేషన్ కు తరలించారు . తమ సమస్యలను పరిష్కరించే వరకు ఆందోళనలు చేపడుతామని ఉద్యోగాలు స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ నేత కె.ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్ల అందజేత

**-పాఠశాల ఆధ్వర్యంలో కె. ప్రసాద్ రెడ్డికి ఘన స్వాగతం**



**జహీరాబాద్ డిసెంబర్ 13 (తరంగాలు)**
జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలంలోని పీచెర్యాగడి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సజ్జాపూర్ గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త కాంగ్రెస్ నేత కె.ప్రసాద్ రెడ్డి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కొరకు ప్లేట్లు,గ్లాసులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు బాగా చదివి ఉన్నతమైన స్థానాల్లో ఉండాలని అన్నారు.విద్యార్థులకు మీరు ఏం కావాలనుకుంటున్నారు అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు డిగ్రీ బాగా చదివిన తర్వాత ఐఏఎస్ కు ప్రిపేర్ కావాలని అటువంటి విద్యార్థులకు అన్ని సహాయ సహకారాలు అందజేస్తానని ఈ పాఠశాల నుండి ఒక ఐఏఎస్ కావాలని నా కోరిక అని అన్నారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ..సజ్జాపూర్, మాచిరెడ్డిపలె, పిచెర్యాగడి తండా (ఎ)మరియు (బి) గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు వారి గ్రామంలో సైకిళ్లు పంపిణీ చేయడం పాఠశాలకు విచ్చేసి విద్యార్థులకు ప్లేట్లను,గ్లాసులను అందజేయడం విద్యార్థులను ఉన్నత విద్య కోసం ప్రోత్సహించడం ద్వారా విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెరుగుతుందని విద్యార్థుల పట్ల ఇంత శ్రద్ధ వహిస్తున్న కె.ప్రసాద్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.కోహీర్ మండల విద్యాధికారి శ్రీజాకిర్ హుస్సేన్ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మంచి ప్రోత్సాహంగా ఉంటుందని మండలంలో మరికొన్ని స్కూళ్ళకి అందజేయవలసిందిగా కోరినారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వీర రెడ్డి,సజ్జపూర్ మాజీ సర్పంచ్ అడవి రెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ హేమలత,పాఠశాల మాజీ ఎస్ఎంసి చైర్మన్ కృష్ణ,కాంగ్రెస్ పార్టీ కోహీర్ మండల ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ రాథోడ్ వినోద్ కుమార్,మైసయ్య, వాగుల చంద్రశేఖర్,పిచేర్యాగడి మైనారిటీ ప్రెసిడెంట్ జహీరోద్దీన్, నాయకులు పాఠశాల బృందం పాల్గొన్నారు.

## ముత్యాల శంకర్ రెడ్డికి నివాళులర్పించిన సీపీఐ నాయకులు



**ఎల్బీనగర్, డిసెంబర్ 13 (తరంగాలు)**
నల్గొండ జిల్లా సమస్త నారాయణపురంలో సీపీఐ పార్టీ బలోపేతం చేయుటకు అనునిత్యం పోరాటాలు నిర్వహించిన గొప్ప నాయకుడు ముత్యాల శంకర్ రెడ్డి అని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి అన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి తండ్రి ముత్యాల శంకర్ రెడ్డి 7 వ వర్ధంతి వేడుకలను రావినారాయణరెడ్డి కాలనీలోని నివాసంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రవీంద్ర చారి శంకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీకి ముత్యాల శంకర్ రెడ్డి చేసిన సేవలు గుర్తు చేశారు. ఆయన వారసత్వంగా ఆయన కొడుకు యాదిరెడ్డి నేడు పేద ప్రజల కోసం పార్టీ పక్షాన ఉద్యమాలు చేస్తూ రాష్ట్ర స్థాయి నాయకులుగా ఎదిగాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, సీపీఐ పార్టీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు హరిసింగ్ నాయక్, చిర్ర శేఖర్, యేశాల నర్సింహా, కేతరాజు నర్సింహా పుల్లయ్య, వెంకన్న, నిరంజన్, మధు, ఈశ్వరయ్య, నన్నెసాబ్ తదితరులు పాల్గొన్నారు.


## టీఎస్ యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం ..




**డిసెంబర్ 13 (తరంగాలు) -తాడ్వాయి**
మండల కేంద్రంలోని ఇందిరానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ నూతన కమిటీని శుక్రవారం జరిగిన మండల మహాసభలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు పరీక్షలు పరిశీలకులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి వాసుదేవారెడ్డి వ్యవహరించారు. నూతన మండల అధ్యక్షులుగా సుతారి పాపారావు, మండల ప్రధాన కార్యదర్శిగా అల్లం భాస్కర్, ఉపాధ్యక్షులుగా గుమ్మడి ప్రభాకర్, మహిళా ఉపాధ్యక్షులుగా కొమరం శ్రీష, కోశాధికారిగా గట్టి సురేందర్, మండల కార్యవర్గ సభ్యులుగా లకావత్ సురేష్, కోమల, చేల రాణి, హనుమంతు, సందీప్, రాజేష్, నరేష్, మరియు జిల్లా కౌన్సిలర్ గా పులిసె సమ్మయ్య, ఆడిట్ కన్వీనర్ గా సుధార రమేష్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు ఆర్ వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని పెండింగ్ డి ఏ లను, పి ఆర్ సి ని ప్రకటించాలని అన్నారు. కేజీబీవీ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు కనీస వేతనం స్కేలు ప్రకటించాలన్నారు. ఎస్ ఎస్ ఏ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులుగా కొనసాగుతున్న వారికి పనికి తగిన వేదనం పెంచాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఎన్నికైన టీఎస్ యుటిఎఫ్ మండలాధ్యక్షులు సుతారి పాపారావు మాట్లాడుతూ భవిష్యత్తులో జరిగే ఉద్యమాలకు ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 15న జరిగే జిల్లా మహోత్సవాలు విజయవంతం చేయాలని ఉపాధ్యాయ బృందాలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.హెచ్ నిబంధనలకు అనుగుణంగా విస్తరణ చేపట్టండి

**మంత్రి తుమ్మల**



**అశ్వారావుపేట డిసెంబర్ 13 (తరంగాలు)**
జాతీయ రహదారి నిబంధనలకు అనుగుణంగా అశ్వారావుపేట సెంట్రల్ లైటింగ్,డ్రైనేజీ నిర్మాణాలను చేపట్టాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆర్ అండ్ బీ శాఖ అధికారులకు సూచించారు. అశ్వారావుపేటలో చేపట్టిన డ్రైనేజ్ నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సైడ్ డ్రైనేజీ పనులను ఒక చోట ఎక్కువ మరొకచోట తక్కువ తీస్తున్నారని పిర్యాదులు వస్తున్నాయి అని అలా కాకుండా జాతీయ రహదారికి నిర్దేశించిన కొలతలు ప్రకారం డ్రైనేజీలు,విస్తరణ చేపట్టాలని అన్నారు.ఏ ప్రాంతంలో ఎంత పోయినా కూడా రహదారి నిబంధనలు ప్రకారం సర్వే చేసి అడ్డం వచ్చిన వాటిని తొలగించాలని,మూడు రోడ్ల కూడలి లో నుంచొని చూస్తే డ్రైనేజీలు నేరు గా కనపడాలి, వంకర,టింకర చేయకుండా చూడండి.అదేవిధంగా నాణ్యత లోనూ రాజీ పడవద్దని డీఈఈ శ్రీనివాసరావు కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ శ్రీనివాస్,రాకేష్ లు ఉన్నారు.

## విద్యార్థులకు ఇచ్చే భోజనంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు





**-రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**
**-మక్తల్ మండల పరిధిలో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**నారాయణపేట, డిసెంబర్ 13 (తరంగాలు)**
మక్తల్ మండల పరిధిలో గుడిగండ్ల జలికేర్ మరియు మక్తల్ మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలను రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఆయా పాఠశాలలో భోజన నాణ్యతను పరిశీలించారు. వంట ఏజెన్సీ నిర్వాహకులకు నిత్యం సలుపులు, బియ్యం, పప్పు నాణ్యమైనవిగా ఉండాలని సూచించారు.గుడిగండ్ల పాఠశాల మధ్యాహ్నం భోజనాన్ని రుచిచూసిన కమిషన్ బృందం, కూరగాయలను మెరుగ్గా చేయాలని సూచించింది. వంటకు వినియోగించే నీటిని క్రమం తప్పకుండా శుభ్రంగా ఉంచాలని, భోజనం రుచికరంగ ఉందా లేదని విద్యార్థులను అడిగి తెలుసుకోవాలని తెలిపారు.ఆహార భద్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఖచ్చితంగా చర్యలు తప్పవని, మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. గురుకుల పాఠశాలలో మెనూ ప్రకారం గుడ్డు వడ్డించాలని ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. గుడ్ల సరఫరా సమస్యను వెంటనే పరిష్కరించి, ఆర్డీవోను ఆదేశించారు.అదేవిధంగా ఎల్లమ్మ కుంటలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి, గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికారాన్ని పరిశీలించారు. ఎట్టి పరిస్థితిలోనూ గర్భిణీలకు భోజనం ఇంటికి పంపించవద్దని, అంగన్వాడి కేంద్రాల్లోనే భోజనం చేసి వెళ్లేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలకు గుడ్లు, పౌష్టికారాన్ని అందించాలని, పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచాలని ఆదేశించారు.మక్తల్ మండలంలో గంజి రోడ్ లోని రేషన్ షాప్ ను తనిఖీ చేసి స్టాక్ రికార్డులను పరిశీలించారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రంగినేని శారద, ఎం. భారతి, బి. జ్యోతి మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తాహసీల్దార్లపై ఏసీబీ దాడులు నిర్వహించాలి..

**-ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నవారిని గుర్తించండి**
**-సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**



**డిసెంబర్ 13 (తరంగాలు)-కామారెడ్డి**
అసైన్మెంట్ భూములను పట్టా భూములుగా మార్చిన తాసిల్దార్ల పై ఏసీబీ అధికారులు దాడులు చేసి చర్యలు తీసుకోవాలి సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గడపగడపకు సీపీఐ(ఎం) చేసిన ప్రచారంలో భాగంగా తమ దృష్టికి చాలా విషయాలు వచ్చాయని, అందులో వివిధ గ్రామాలలో రాజకీయ నాయకులు పలుకుబడి గల వ్యక్తులు ప్రభుత్వ భూములను కబ్జా చేశారని, కుంటలు, చెరువుల భూమిని సైతం కబ్జాలు చేశారన్నారు. ఇలాంటి వ్యక్తులకు రెవెన్యూ వివిధ మండలాల్లోని తాసిల్దారుడు కొందరు అధిక డబ్బులు తీసుకొని అసైన్మెంట్ భూములను సైతం పట్టా భూములుగా మార్చిన అధికారులు ఉన్నారని, ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించుకున్నారని ఏసీ అధికారులు గుర్తించి అలాంటి వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలన్నారు. దళితులు, పేద రైతులు తమ తండ్రుల పేరుపై ఉన్న అసైన్మెంట్ భూములను తమ పేరుపై మార్చాలని తాసిల్దార్ కార్యాలయల తిరుగుతున్న వారి పేర్లు మార్చడం లేదని, కొన్నిచోట్ల డబ్బులు తీసుకొని మార్చిన సంఘటనలు మా దృష్టికి వచ్చాయన్నారు. అలాంటి అవినీతి తాసిల్దార్లను ప్రభుత్వమే గుర్తించాలని బీద రైతు తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నరాన్నారు. అలాంటిది ఏసీబీ కార్యాలయానికి వెళ్లి వారికి ఫిర్యాదు చేయాలంటే అమాయకులైన రైతులకు తెలియదన్నారు. కామారెడ్డి, ఉమ్మడి మాచారెడ్డి తదితర మండలాల్లో చాలా చోట్ల దేవాలయ, ప్రభుత్వ, కుంటలు చెరువుల శిఖం భూములను రాజకీయ నాయకులకు కొందరు తాసిల్దార్లు పట్ట భూములుగా మార్చి చేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. చాలాచోట్ల కుంటలను కబ్జాలు చేసి అక్కడ వెంచర్లు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కార్యవర్గ సభ్యులు వెంకట్ గౌడ్, మోతిరం, కొత్త నరసింహులు, జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గొండ, అజయ్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## డాలర్లకు భారీ డిమాండ్.. ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపీ విలువ

-84.88 వద్దకు పతనం
-మరో 5 పైసలు క్షీణించిన విలువ



డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ అంతకంతకూ పడిపోతూనే ఉన్నది. గురువారం మరో 5 పైసలు దిగజారి ఫారెక్స్ మార్కెట్‌లో ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని తాకుతూ 84.88 వద్దకు క్షీణించింది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరల్లో పెరుగుదల, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణలు, దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాలు.. రూపీని ఒత్తిడికి గురిచేశాయి. ఈ క్రమంలోనే విదేశీ బ్యాంకులు, దిగుమతిదారుల నుంచి డాలర్లకు భారీగా డిమాండ్ కనిపించింది. నిజానికి అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన దగ్గర్నుంచి కరెన్సీ మార్కెట్‌లో డాలర్ పరుగులు మొదలయ్యాయి. ఇదే సమయంలో ఇతర దేశాల కరెన్సీల పతనం కూడా ఆరంభమైంది. ముఖ్యంగా ఆసియా దేశాల్లోని అన్ని కరెన్సీల విలువ క్రమేణా పడిపోతున్నదని ఫారెక్స్ ట్రేడర్లు గుర్తుచేస్తున్నారు. బ్రిక్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా) సభ్య దేశాలపై 100 శాతం సుంకాల పెంపు ఉంటుందని ట్రంప్ హెచ్చరించడమే కారణం అంటున్నారు.

**మూడు రోజుల్లో 27 పైసలు..** గడిచిన 4 రోజుల్లో 3 రోజులూ రూపీ నష్టాలకే పరిమితమైంది. మిగతా ఆ ఒక్కరోజు ఎక్కడిదక్కడే ఉన్నది. ఇక ఈ మూడు రోజుల ట్రేడింగ్‌లో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 27 పైసలు కోల్పోవడం గమనార్హం. సోమవారం ఒక్కరోజే 20 పైసలు క్షీణించగా, బుధ, గురువారాల్లో మరో 7 పైసలు పతనమైంది. భారతీయ క్యాపిటల్ మార్కెట్ల నుంచి తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నట్టు ఫారెక్స్ ట్రేడర్లు చెప్తున్నారు. మరోవైపు కరిగిపోతున్న దేశంలోని ఫారెక్స్ రిజర్వులు సైతం పరిస్థితుల్ని మరింతగా దిగజార్చుతున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 28న 704.885 బిలియన్ డాలర్లతో ఆల్‌టైమ్ హైలో ఉన్న ఫారెక్స్ రిజర్వులు.. గత నెల 22న 656.582 బిలియన్ డాలర్లకు క్షీణించాయి. దాదాపు రెండు నెలల్లో 48.30 బిలియన్ డాలర్లు హరించుకుపోయాయి.

## భారీగా తగ్గిన బంగారం.. అదే బాటలో వెండి..!




జ్యువెల్లర్లు, కొనుగోలు దారుల నుంచి గిరాకీ రావడంతోపాటు జోరుగా విక్రయాలు సాగుతుండటంతో దేశ రాజధాని ఢిల్లీలో బంగారం, వెండి ధరలు శుక్రవారం ఒక్కరోజే భారీగా తగ్గుముఖం పట్టాయి. మళ్లీ తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.80 వేల దిగువకు చేరుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లలో బలహీన ధోరణి కూడా దేశీయంగా బంగారం, వెండి ధరలు తగ్గడానికి మరో కారణంగా ఉంది. శుక్రవారం 24 క్యారట్ల బంగారం తులం ధర రూ.1,400 తగ్గి రూ.79,500లకు పడిపోయింది. గురువారం తులం బంగారం ధర రూ.80,900 వద్ద స్థిర పడింది. మరోవైపు, కిలో వెండి ధర రూ.4,200 పతనమై రూ.92,800 వద్దకు పడిపోయింది. డిసెంబర్ నెలలో భారీగా వెండి ధర పతనం కావడం ఇదే మొదటిసారి. గురువారం కిలో వెండి ధర రూ.97,000 పలికింది. శుక్రవారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.1,400 పతనమై రూ.79,100 లకు చేరుకున్నది. గురువారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం ధర రూ.80,500 పలికింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ తులం బంగారం ధర రూ.539 తగ్గి రూ.77,430లకు చేరుకుంది. మార్చి డెలివరీ కిలో వెండి ధర రూ.1,104 పతనమై రూ.91,529 వద్ద స్థిర పడింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 18.60 డాలర్లు నష్టపోయి 2690.80 డాలర్లు పలికింది. కామెక్స్ సిల్వర్‌లో ఔన్స్ వెండి ధర 1.42 శాతం పతనంతో 31.17 డాలర్లు పలికింది.

## టాటా కమర్షియల్ వాహనాలు ప్రియం

దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన టాటా మోటర్స్ కూడా తన కమర్షియల్ వాహన ధరలను 2 శాతం వరకు పెంచబోతున్నట్లు ప్రకటించింది. జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా అన్ని రకాల ట్రక్కులు, బస్సుల ధరలను సవరిస్తున్నట్లు తెలిపింది. ఉత్పత్తి వ్యయం పెరగడం వల్లనే వీటి ధరలు పెంచాల్సి వస్తున్నదని పేర్కొంది. ఆయా మాడళ్లు బట్టి బస్సులు, ట్రక్కులు మరింత ప్రియంకానున్నాయని వెల్లడించింది.




## కమిన్స్ టీమిండియాను భయపెట్టే ప్రయత్నం

నేటి నుంచి బ్రిస్బేన్‌లో భారత్-ఆస్ట్రేలియా మధ్య మూడో టెస్టు జరగనుంది. ఈ మైదానం ఆస్ట్రేలియా యొక్క బలమైన కోటగా పరిగణించబడుతుంది. గతసారి ఇదే మైదానంలో భారత జట్టు విజయం సాధించింది. బ్రిస్బేన్‌లో జరగనున్న మ్యాచ్‌కు ముందు కమిన్స్ టీమిండియాను భయపెట్టే ప్రయత్నం చేశాడు. భారత్ ఆస్ట్రేలియా మధ్య మూడో టెస్టు ప్రారంభం కావడానికి మరికొన్ని గంటల సమయం మాత్రమే మిగిలి ఉంది. బ్రిస్బేన్‌లో జరగనున్న ఈ మ్యాచ్‌కు ముందు ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ టీమిండియాతో మైండ్ గేమ్‌లు ఆడడం ప్రారంభించాడు. అతను తన జట్టులో ఫాంలోలేని స్టీవ్ స్మిత్ పేరును తీసుకొని భారత జట్టును భయపెట్టడానికి ప్రయత్నించాడు. నిరంతరాయంగా ఫ్లాప్ అవుతున్న స్మిత్ గురించి, కమిన్స్ అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నాడని, త్వరలో భారీ ఇన్నింగ్స్ చూడవచ్చంటూ చెప్పుకొచ్చాడు. ఇంతలో స్మిత్ గురించి రహస్యం కూడా వెలుగులోకి వచ్చింది. స్టీవ్ స్మిత్ గత కొంతకాలంగా ఫామ్‌లో లేడు. పరుగుల కోసం వెతుకుతున్నాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో కూడా అతను 3 ఇన్నింగ్స్‌లలో 6 సగటుతో 19




పరుగులు మాత్రమే చేయగలిగాడు. గత 10 టెస్టు ఇన్నింగ్స్‌ల్లో 17.91 సగటుతో 179 పరుగులు చేశాడు. అడిలైడ్ టెస్టులో, అతను 2 పరుగులు చేసిన తర్వాత జస్ప్రీత్ బుమ్రాకు బలి అయ్యాడు. అయినప్పటికీ, నెట్ ప్రాక్టీస్ సమయంలో స్మిత్ చాలా షార్ప్‌గా కనిపిస్తున్నాడని కమిన్స్ చెప్పాడు. అతనికి చాలా సమయం ఉన్నట్లు కనిపిస్తోంది. అయితే, చాలాసార్లు ఆస్ట్రేలియా ఆటగాళ్లు ప్రత్యర్థి జట్లపై ఇలాంటి మెంటల్ ట్రిక్స్ ప్రయోగిస్తూనే ఉంటారు. అయితే, ఇది నిజం కూడా కావచ్చు. ఎందుకంటే ఈలోగా స్మిత్ తన బ్యాటింగ్ విషయంలో దిగ్గజ ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ మైఖేల్ హస్సీ నుంచి సలహా కోరినట్లు కూడా వెల్లడైంది. స్టీవ్ స్మిత్ తన ఫామ్ గురించి ఆందోళన చెందుతున్నాడు. దీనికి సంబంధించి, అతను అడిలైడ్ టెస్టుకు ముందు మైఖేల్ హస్సీని కలిశాడు. ఈ కాలంలో తక్కువ ప్రాక్టీస్ చేయాలని స్మిత్‌కు హస్సీ సూచించాడు. మార్నస్ లాబుషాగ్నే, స్టీవ్ స్మిత్ నెట్స్‌లో చాలా ప్రాక్టీస్ చేస్తారని హస్సీ చెప్పాడు. అయితే, వయసు పెరిగే కొద్దీ ఆటగాళ్లు తక్కువ ప్రాక్టీస్ చేయడం లాభిస్తుంది. 35 ఏళ్ల స్మిత్ ప్రస్తుతం శిక్షణ కంటే మానసికంగా, శారీరకంగా తాజాగా ఉండాల్సిన అవసరం ఉందని మైఖేల్ హస్సీ అభిప్రాయపడ్డాడు. హస్సీ ప్రకారం, అతను స్మిత్‌కు అదే సలహా ఇచ్చాడు. రెండో టెస్టులో అతని సలహాను అనుసరించి, స్మిత్ కొన్ని సెషన్లను వదిలేశాడు. కానీ ప్రయోజనం కనిపించలేదు. అయితే కమిన్స్ మాటలు నిజంగా నిజమైతే మాత్రం టీమిండియాకు ఆందోళన కలిగించే విషయమే. స్మిత్ ఫామ్‌లో ఉంటే ఔట్ కాకుండా భారీ స్కోర్లు చేసే బ్యాట్స్‌మెన్ అని తెలిసిందే.

## గుకేశ్‌కు 5 కోట్ల క్యాష్‌ప్రైజ్ ప్రకటించిన సీఎం స్టాలిన్

ఫిడే ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ టైటిల్ గెలిచిన దొమ్మరాజు గుకేశ్ కు.. 5 కోట్లు క్యాష్ ప్రైజ్ ఇవ్వనున్నట్లు తమిళనాడు సీఎం స్టాలిన్ ప్రకటించారు. సింగపూర్‌లో జరిగిన వరల్డ్ చెస్ టోర్నీలో.. గుకేశ్ విశ్వవిజేతగా నిలిచిన విషయం తెలిసిందే. భారత గ్రాండ్‌మాస్టర్ గుకేశ్‌తో ఫోన్‌లో మాట్లాడారు సీఎం స్టాలిన్. వరల్డ్ టైటిల్ సాధించిన గుకేశ్‌ను ఆయన మెచ్చుకున్నారు. డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ చేసిన సూచనను స్వీకరిస్తున్నట్లు సీఎం స్టాలిన్ తెలిపారు. చెస్ టైటిల్ విజేత గుకేశ్‌కు 5 కోట్ల క్యాష్ ప్రైజ్ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. 18 ఏళ్ల వయసులోనే చాంపియన్ అయ్యాడు గుకేశ్. ఆ టైటిల్‌ను అందుకున్న అతిపిన్న వయస్కుడిగా అతను




రికార్డు సృష్టించాడు.

# స్పోర్ట్స్

## బోర్డర్ గవాస్కర్ సిరీస్‌ను కొత్తగా ప్రారంభిస్తాం



బోర్డర్-గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో భాగంగా శనివారం నుంచి బ్రిస్బేన్ వేదికగా మూడో టెస్ట్ జరుగనున్నది. ఐదు టెస్ట్ సిరీస్‌లో ఇప్పటికే టీమిండియా-ఆస్ట్రేలియా చెరో మ్యాచ్‌లో విజయం సాధించారు. పెర్త్ టెస్ట్‌లో టీమిండియా 295 పరుగుల తేడాతో గెలుపొందింది. ఇక అడిలైడ్‌లో జరిగిన డే-నైట్ టెస్ట్‌లో ఆసిస్ 10 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇంకా మూడు టెస్టులు జరిగాల్సి ఉన్నది. గబ్బా వేదికగా మూడో టెస్ట్ మొదలవనున్నది. ఈ సందర్భంగా టీమిండియా బ్యాటర్ శుభ్‌మన్ గిల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. బ్రిస్బేన్‌లో టెస్ట్ నుంచే టీమిండియా మూడు టెస్టుల సిరీస్‌గా కొత్తగా ప్రారంభిస్తామని చెప్పాడు. అడిలైడ్‌లో ఓటమితో భారత్ నిరాశకు గురైందని గిల్ పేర్కొన్నారు. జట్టులో వాతావరణం సానుకూలంగా ఉందని, బ్రిస్బేన్‌లో జరిగిన పార్టీలో జట్టు పాల్గొందని.. డ్రెస్సింగ్ రూమ్ వాతావరణం బాగుతుందని తెలిపాడు. గురువారం జరిగిన డిన్నర్‌లో జట్టు సరదాగా గడిపిందని చెప్పాడు. అడిలైడ్ టెస్ట్ అంచనాల ప్రకారం జరుగలేదని.. కానీ, ఇకపై జరుగబోయే సిరీస్‌ని మూడు టెస్టుల సిరీస్‌గానే పరిగణించనున్నట్లు పేర్కొన్నాడు. బ్రిస్బేన్‌లో విజయం సాధిస్తే.. మెల్‌బోర్న్, సిడ్నీ టెస్టుల్లో పైచేసి సాధించవచ్చని పేర్కొన్నారు. గత సిరీస్‌లోనూ అడిలైడ్‌లో మాకు ఓ పరాజయం ఎదురైందని.. కానీ, ఆ తర్వాత మ్యాచ్‌ల్లో విజయం సాధించి సిరీస్ కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పుడూ కూడా అదే సానుకూల దృక్పథంతో బరిలోకి దిగుతామని చెప్పారు. 2021 సిరీస్ సమయంలో అడిలైడ్ టెస్ట్‌లో 36 పరుగులకు ఆలౌట్ అయిన తర్వాత.. మళ్లీ కోలుకొని భారత్ సిరీస్‌ను కైవసం చేసుకున్నది. గత టెస్ట్ సిరీస్‌లో పంత్ 89, గిల్ 91 పరుగులు చేయడంతో భారత్ 328 పరుగుల లక్ష్యాన్ని అందుకున్నది. 33 సంవత్సరాల తర్వాత గబ్బా వేదికగా జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఓడించింది. గబ్బా పిచ్ బాగుందని.. జట్టు స్టేడియానికి చేరిన తర్వాత అందరూ ఒక రౌండ్ వేసి పరీక్షించినట్లు తెలిపాడు. ఆదే సమయంలోనే పిచ్ గురించి మరింత తెలుస్తుందని చెప్పుకొచ్చారు.

తరంగాలు




# గూస్‌బంప్స్ తెప్పిస్తున్న డాకు మహారాజ్

బాబీ దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ హీరోగా నటిస్తోన్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109గా వస్తోన్న ఈ చిత్రంలో బాలకృష్ణ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. సంక్రాంతి కానుకగా 2025 జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీ ఫస్ట్ సింగిల్ ప్రోమోను విడుదల చేశారు. దేగ దేగ దేగ.. అంటూ సాగుతున్న ప్రోమో గూస్ బంప్స్ తెప్పిస్తోంది. అనంత్ శ్రీరామ్ రాసిన ఈ పాటను నకాశ్ అజీజ్ పాడాడు. బాలకృష్ణ గండ్రగొడ్డుళ్లు పట్టుకొని సమరంలో ఉన్న లుక్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్దా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మేకర్స్ యూఎస్‌ఏ టెక్సాస్‌లోని డల్లాస్‌లో 2025 జనవరి 4న Texas Trust CU Theatre లో సాయంత్రం 6 గంటల నుంచి ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నట్టు ఇప్పటికే ప్రకటించారు.




# రెజీనా కసాండ్రా బర్త్ డే స్పెషల్..

## సన్నీడియోల్ టీం జాట్ లుక్ వైరల్

ఈ చిత్రంలో రెజీనా కసాండ్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ఇవాళ పుట్టినరోజు జరుపుకుంటున్న రెజీనాకు శుభాకాంక్షలు తెలియజేశారు మేకర్స్. ఆకుపచ్చ ఫ్లోరల్ డిజైన్ చీరలో చిరునవ్వులు చిందిస్తున్న రెజీనాలుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే మాస్ ఫీస్ట్ లోడింగ్ అంటూ లాంచ్ చేసిన టీజర్ స్టన్నింగ్ యాక్షన్ పార్ట్‌తో సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. ఈ చిత్రంలో బీటౌన్ స్టార్ యాక్టర్ రణ్‌దీప్ హుడా విలన్‌గా నటిస్తున్నాడు. ఈ చిత్రానికి టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ సినిమాకు రిషి పంజాబి సినిమాటోగ్రాఫర్ కాగా.. అవినాష్ కొల్ల ప్రొడక్షన్ డిజైనర్. ఈ సినిమాతో గోపీచంద్ మలినేని బీటౌన్ డెబ్యూ ఇస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి. బాలీవుడ్ స్టార్ యాక్టర్ సన్నీడియోల్ హీరోగా నటిస్తోన్న చిత్రం జాట్ . టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వం వహిస్తున్నాడు. ఎస్‌డీజీఎం గా రాబోతున్న ఈ చిత్రానని మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

# సూర్యతో జోడీగా..

దక్షిణాది చిత్రసీమలో త్రిష హవా నడుస్తోంది. ప్రస్తుతం ఈ భామ ఏడు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. 'పొన్నియన్ సెల్వన్' సిరీస్ చిత్రాల భారీ సక్సెస్‌తో త్రిష దశ మారిపోయింది. వరుసగా అగ్ర హీరోల చిత్రాలను అంగీకరిస్తూ బిజీబిజీగా మారింది. తాజాగా ఈ భామ అగ్ర హీరో సూర్య 45వ చిత్రంలో కథానాయికగా ఖరారైంది. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. సూర్య నటిస్తున్న 45వ చిత్రం ఇటీవలే ప్రారంభమైంది. ఆర్జే బాలాజీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్‌ఆర్ ప్రకాష్ బాబు, ఎస్‌ఆర్ ప్రభు నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ద్వితీయార్థంలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. సూర్య-త్రిష జోడీ విజయవంతమైన చిత్రాల్లో నటించారు. సుదీర్ఘ విరామం తర్వాత వీరు కలిసి నటిస్తుండటం విశేషం. త్రిష ప్రస్తుతం విశ్వంభర, థగ్‌లైఫ్, బ్యాడ్ అండ్ అగ్లీ వంటి భారీ చిత్రాల్లో నటిస్తున్నది.





# సంక్రాంతికి మీ ఇంటికొస్తున్నాం :


## -విక్టరీ వెంకటేశ్

క్లాస్, మాస్, కామెడీ, ఫ్యామిలీ.. ఇలా అన్ని జోనర్లలో సినిమాలు చేస్తూ కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్. తనదైన కామిక్ స్టైల్ ఆఫ్ యాక్షన్‌తో ఎంటర్‌టైన్ చేసే వెంకీమామ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా ఇండస్ట్రీ ప్రముఖులు, అభిమానులు, మూవీ లవర్స్, ఫాలోవర్లు వెంకీ మామకు బర్త్ డే విషెస్ తెలియజేస్తున్నారు. తాజాగా అనిల్ రావిపూడి టీం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ సంక్రాంతికి వస్తున్నాం నుంచి మీను సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. మీనాక్షి చౌదరి గురించి ఈ పాట ఉండబోతున్నట్టు ప్రోమో చెబుతోంది. సాంగ్‌లో వెంకీ పోలీసాఫీసర్‌గా సూపర్ స్టైలిష్‌గా కనిపిస్తూ ఘర్షణ సినిమాను మరోసారి గుర్తుకు తెస్తున్నాడు. ఇప్పటికే గోదారి గట్టు మీద రామసిలకవే.. ఓ.. గోరింటాకెట్టుకున్న సందమామవే అంటూ సాగే ఫస్ట్ సింగిల్‌కు నెట్టింట సూపర్ రెస్పాన్స్ వస్తోంది. భాస్కర భట్ల రాసిన ఈ పాటను రమణ గోగుల, మధుప్రియ పాడగా.. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించాడు. ఈ మూవీ 2025 సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రంలో పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే, కోలీవుడ్ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ట్రయాంగిల్ క్రైమ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు.

# అల్లు అర్జున్ అరెస్ట్.. షాక్‌లో రష్మిక మందన్నా

సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనకు సంబంధించి అగ్ర నటుడు అల్లు అర్జున్ అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. చిక్కడపల్లి పోలీసులు అతడిని ఏ11గా అరెస్ట్ చేసి నాంపల్లి కోర్టు ముందు హాజరుపరుచగా.. నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండును విధించింది. దాంతో పోలీసులు ఆయనను చంచల్‌గూడ జైలుకు తరలించారు. మరోవైపు అల్లు అర్జున్‌పై నమోదైన కేసును కొట్టివేయాలని, సాధ్యంకాని పక్షంలో మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది హైకోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు అల్లు అర్జున్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.అయితే అల్లు అర్జున్ అరెస్ట్‌కు సంబంధించి రాజకీయ ప్రముఖులతో పాటు సినీ ప్రముఖులు ఖండిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ఘటనపై నటి రష్మిక మందన్నా స్పందించింది. అల్లు అర్జున్ అరెస్ట్ అనే వార్త చూసి నేను నమ్మలేకపోతున్నాను. థియేటర్ వద్ద జరిగిన సంఘటన దురదృష్టకరం. ఇదోక తీవ్ర విషాదకర సంఘటన. అయితే ఈ సంఘటనకు సంబంధించి ఒకే వ్యక్తి మీద ఆరోపణలు చేయడం సరికాదు. ఇది హార్ట్ బ్రేకింగ్‌గా ఉంది అంటూ రష్మిక రాసుకోచ్చింది.





Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**